నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
సోమవారం 17 జూలై 2023



18, 19న మండల కేంద్రాల్లో బైక్‌ర్యాలీ, పాదయాత్రలు

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలపై 18,19న మండలాల్లో బైక్, పాదయాత్రలు నిర్వహిస్తున్నట్లు ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని యూటీఎఫ్ కార్యాలయంలో కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యారంగ ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలపై ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ(రాష్ట్ర స్టీరింగ్ కమిటీ దశలవారి పోరాట పిలుపులో భాగంగా జులై 18,19 తేదీలలో బైక్ లేదా పాద యాత్రలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్. వెంకటేష్, కె.రవికుమార్, డిటి. ఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆదిత్య, ఎస్. వెంకటేశ్వర్లు, టిపిటిఎఫ్. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మహమూద్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



జీరో బల్బుకు రూ.3 వేలు

- విద్యుత్ బకాయిల పేరుతో దళితులపై కేసులు
- సర్‌చార్జి మెయింటెనెన్స్ అంటూ ముక్కు పిండి వసూళ్లు
- విద్యుత్ బకాయిల వసూలు మానుకోవాలి. - ఆందోళనలో బాధిత దళితులు
- ఉచితం అంటూ కేసులు పెట్టడమేనా : మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డి





నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం రెండవ వార్డు హరిజన వాడలో అధిక శాతం దళితులు ఉంటారు. వీరు ఒకే గది పూరి గుడిసెలో జీరో బలుబు జీవనం సాగిస్తున్నారు. వీరికి ఏసీలు, కూలర్లు, ఫ్యాన్లు, కుక్కర్లు, అనేవి లేనే లేవు. పొద్దస్తమానం రెక్కల కష్టం చేసే పేదలు బుక్కెడు తినగానే ఒక గదిలో తల దాచుకుంటారు. మినుకు మినుకు మంటూ చీకట్లో ఉంటున్న వారిపై సైతం వేలకు వేలు బిల్లులు వసూలు చేస్తున్నారు. దళిత కాలనీలో పరుశరాములు గుడిసెలో నివాసం ఉంటున్నాడు. వీరికి ఎలాంటి విలాస వస్తువులు లేవు. గత కొంతకాలంగా ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని చెబుతున్న అధికారులు ఈ మధ్యలో మీరు విద్యుత్తును దొంగిలిస్తున్నారన్న పేరుతో 5000 రూపాయల జరిమానా విధించారు. రెండు మూడు సార్లు నోటీసులు వచ్చిన తర్వాత దళిత పరుషరాములు స్పందించక పోవడంతో మీరు 1000 కట్టండి మిగతావి మాఫీ చేస్తామని అధికారులు నమ్మబలికారు. నిజంగానే మాఫీ చేస్తారేమోనని నమ్మి కూలి డబ్బులతో వెయ్యి రూపాయలు చెల్లించాడు. మరో దళిత ఎల్లమ్మ కు 4000 వేల విద్యుత్ బిల్లు వచ్చింది. ఈమె అప్పులు చేసి మూడు వేలు చెల్లిస్తే ఐదు వందలకు మాత్రమే బిల్లు ఇచ్చారు. మిగతా డబ్బులు చెల్లించాలని ఒత్తడి చేస్తున్నారు. ఎల్లమ్మ డబ్బులు చెల్లించక పోవడంతో ఈమెపై విద్యుత్ చౌర్యం కేసు నమోదు చేశారు. మరో దళిత బాలీశ్వరమ్మకు సైతం ఐదు వేల బిల్లు వచ్చినట్లు చెప్పారు. ఒక నాగర్‌కర్నూల్ పట్టణంలోనే 500 దళిత కుటుంబాలకు విద్యుత్ చౌర్యం పేరుతో నోటీసులు ఇచ్చి వీరిపై కేసులు నమోదు చేశారని పలువురు తెలిపారు. . పోలీసులు బలవంతంగా పోలీస్ స్టేషనుకు తీసుకెళ్లి బిల్లు చెల్లించాలని ఆదేశిస్తున్నారు. ఎవరైనా ఎదురు తిరిగితే శారీరక హింసలకు గురి చేస్తున్నట్లు దళితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

జీరో బల్బు తో నివసిస్తున్న పేదలందరికీ ఉచిత విద్యుత్తు అందిస్తామని ప్రభుత్వం చెప్పారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 4 లక్షలు మంది దళితులు ఉన్నారు. వీరిలో జీరో బల్బు ఉన్న గుడిసెలు రెండున్నర లక్షలకు పైగా ఉన్నాయి. ప్రభుత్వ అధికారుల లెక్కల ప్రకారం వీరంతా విద్యుత్ బిల్లులు చెల్లించాల్సిందే ననీ హుకుం జారీ చేస్తున్నారు. ఒకవైపు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సాగుకు దళిత సామాజిక వర్గానికి చెందిన వారికి ఉచితంగానే విద్యుత్తు సరఫరా చేస్తామని అన్నారు. ఇటీవల అధికారుల చర్యలు చూస్తుంటే దళితులపై ఉక్కు పాదం మోపినట్లుగా ఉందని వారు ఆందోళన చేస్తున్నారు.30 సంవత్సరాలుగా కాలనీలో ఒక విద్యుత్తు బల్బ వేసుకొని జీవనం సాగిస్తున్నారు. ఇప్పుడు విద్యుత్ అధికారులు పోలీసులు కలిసి పేదల నుంచి బలవంతంగా బిల్లులు వసూలు చేస్తున్నారని బాధితులు తెలిపారు. కాల్చిన విద్యుత్ బిల్లు కంటే సర్చార్జి మెయింటెనెన్స్ చార్జీల పేరుతో మూడు రెట్లు అదనంగా వసూలు చేస్తున్నారని వారు వాపోయారు. ఒకవైపు ఉచిత విద్యుత్తు పేరుతో హడావుడి చేస్తున్న పాలకులు దళితుల గృహ వినియోగంపై ఇచ్చిన మాట తప్పుతున్నారని పలువురు విమర్శిస్తున్నారు.

ఇల్లు లేక ఆరు బయట గుడిసె వేసుకొని జీవిస్తున్నాం. వర్షం వస్తే రాత్రంతా జాగారమే. జీరో బల్బు వేసుకొని రాత్రిపూట జాగారం చేస్తున్నాం. ఒక బల్బు ఉండి 100 యూనిట్లకు లోపు విద్యుత్తు వాడకం దారులయిన దళితులకు ఉచిత విద్యుత్తు సరఫరా చేస్తామన్నారు. ఇప్పుడేమో అధికారులు దొంగతనంగా విద్యుత్తు వాడుతున్నారని నోటీసులు ఇచ్చి కేసులు బనాయిస్తున్నారు. చిన్న గుడిసెకైనా నెలకు వేలాది రూపాయలు వసూలు చేయడం వల్ల దళితులు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారని పలు పార్టీలు దళిత సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

దళితుల విద్యుత్ బకాయిలపై ప్రభుత్వం మొండి వైఖరి వీడాలి



తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాటను తప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం 20 సంవత్సరాలుగా దళితులకు 100 యూనిట్ల లోపు విద్యుత్తు ఉచితంగా సరఫరా చేస్తున్నాం అన్నారు. బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బలవంతంగా దళితుల నుండి బిల్లులు వసూలు చేస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం దళితుల నుండి బిల్లు వసూళ్లను ఆపకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతాం.

నాగం జనార్దన్ రెడ్డి మాజీ మంత్రి కాంగ్రెస్ సీనియర్ నాయకులు

గుడిసెకు ఐదువేల విద్యుత్ బిల్లు వచ్చింది



ప్లాస్టిక్ కవర్లతో గుడిసె వేసుకొని జీవిస్తున్నాం. రెండు రెక్కలు తప్ప వేరే ఆస్తులు లేవు. 5000 రూపాయల విద్యుత్ బల్బు బకాయి చెల్లించాలని ఒత్తడి చేస్తున్నారు. పోలీసులను ఇంటికి పంపి దొంగతనం కేసు పెట్టి జైలుకు పంపుతామన్నారు.

పరుషరాములు, దళిత కాలనీ

పేదలపై విద్యుత్ అధికారులు దాడులు చేస్తున్నారు



ఒకే గదిలో నా భర్త ముగ్గురు పిల్లలు ఉంటున్నాం. ఒక బల్బు తప్ప ఇతర ఏవి మా దగ్గర లేవు. రెండు నెలల కోసారి మూడు వేల రూపాయలు విద్యుత్ బకాయి అంటూ వస్తున్నారు. నెలకూలి చేసుకొని జీవం సాగించే మాకు వేల వేల రూపాయలు విద్యుత్ బకాయిలు ఎలా చెల్లించాలి. ఇప్పటికైనా విద్యుత్ బకాయిల వసూలు మానుకోవాలి.

ఎల్లమ్మ ,దళిత గృహిణి నాగర్ కర్నూల్

ప్రజా సమస్యల కోసమే పాదయాత్ర.

- జడ్చర్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అనిరుద్ రెడ్డి

నవతెలంగాణ - బాలానగర్

గ్రామీణ ప్రాంతాల ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి ప్రజా పాదయాత్ర కార్యక్రమం చేపట్టినట్లు జడ్చర్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. ఆదివారం బాలానగర్ మండల పరిధిలోని నేరేళ్లపల్లి గుండె డు బాలానగర్ ,అమ్మపల్లి గ్రామాలల్లో పాదయాత్ర నిర్వహించారు. గుండేడు గ్రామంలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ రాజారాం పరిశ్రమ అధరం ప్లాంటు నిర్మించడానికి ప్రజాభిప్రాయ సేకరణ ఏర్పాటు చేస్తే పొల్యూషన్ పరిశ్రమలు వద్దని నిలిపివేశానని అది మీకు అందరికీ తెలుసు అని ఆయన అన్నారు. రాజాపూర్ మండలం రంగారెడ్డిగూడెం గ్రామంలో గల మా బిలాస్ రేఖ పరిశ్రమ నుండి వెలువడుతున్న వాయువు కాలుష్యం వల్ల అనేక గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతునారన్నారు. ప్రజల కోరిక మేరకు కోర్టులో కేసు వేశానని ఇప్పుడు ఆ పరిశ్రమలు నిలిపివేశారని ఆయన అన్నారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి. ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ పరిశ్రమలు నిలుపుకోండి అని పరిశీలిస్తున్నారే తప్ప వాయు కాలుష్యం జల కాలుష్యం గురించి వారు పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. బాలానగర్ మండల కేంద్రంలో గల తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ వాళ్లే కట్టుకోమంటారు వాళ్లే నిలిపివేయటం ఏమిటని ప్రశ్నించారు. రెవెన్యూ కార్యాలయంలో సర్వే గ్రామ సేవకులు అందరు వారి చేతిలో ఉన్న ఎందుకు సర్వే చేయించలేకపోతున్నారని ఆయన ప్రశ్నించారు. బాలానగర్ మండల కేంద్రంలో స్మశాన వాటిక కట్టి అప్పుడే కూలగొట్టడం ఏమిటని ప్రశ్నించారు. దీనిపైన సిట్టింగ్ జడ్జి పైన తో విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట శంకర్ నాయక్. వెంకటేశ్వర రెడ్డి .వెంకట్ నాయక్. గుండేటి సర్పంచ్ నరసింహారెడ్డి. వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు అభిమానులు కార్యకర్తలు పాదయాత్రలో పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో అపూర్వ ఆదరణ

- వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే అధికారం
- జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జి.మధుసుధన్ రెడ్డి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

కాంగ్రెస్ పార్టీకి రోజురోజుకు ప్రజల్లో పూర్వ ఆదరణ లభిస్తున్నదని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి. మధుసూదన్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ నియోజకవర్గం ఏదిర గ్రామం, పట్టణంలోని 25, 26 వార్డ్ ల నుండి బీఆర్ఎస్, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, దేవరకద్ర నియోజకవర్గం అమిస్తాపూర్, అమిస్తాపూర్ పరిధిలోని వివిధ తండాల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జి.మధుసూధన్ రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షులు ఉబేదుల్లా కొత్వాల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. జిల్లా అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సంక్షేమాన్ని విస్మరించాయని ఆరోపించారు. ప్రజల్లో మార్పు వచ్చిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. టీపీసీసీ ఉపాధ్యక్షులు ఒబెదుల్లా కొత్వాల్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్, బిజెపి పార్టీలకు ప్రజలు తమ ఓటు ద్వారా తగిన బుద్ధి చెబుతారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో అన్ని వర్గాల సంక్షేమానికి పాటుపడినట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పనిచేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి జహీర్ అక్తర్, మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వసంత రాఘవేందర్ రాజుగారు, మాజీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అనిత, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, జిల్లా అధ్యక్షులు రాములు యాదవ్, భూత్పూర్ మండల పార్టీ కేశి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అసమానతలు పోవాలంటే బుద్ధిజంతోనే సాధ్యం

- బౌద్ధ బిక్షువు గురువు డాక్టర్ నాగరాజన్



నవతెలంగాణ - హన్వాడ

అసమానతలు రూపుమాపాలంటే బుద్ధిజంతోనే సాధ్యమని బౌద్ధ బిక్షువు గురువు డాక్టర్ నాగరాజన్ ,విశిష్ట అతిథిగా బాదేపల్లి సిద్ధార్థ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో నీ స్టేషన్ రోడ్లు బుద్ధ భవనంలో ఆదివారం బుద్ధిస్టు సొసైటీ ఆఫ్ ఇండియా జిల్లా కమిటీ పిలుపుమేరకు బౌద్ధ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ముందుగా దీపారాధన బుద్ధవనంతో మొదలుపెట్టి దీపారాధన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బుద్ధుడు చెప్పిన పంచశీల అష్టంగా మార్గంలో పయనించినప్పుడే దేశంలో సమానత్వం వెల్లువిరుస్తాయన్నారు. శాంతి సమానత్వం సాధించాలంటే వ్యవస్థలో కూరుకుపోయిన అసమానతలు రూపుమాపాలంటే బుద్ధిజంతోనే సాధ్యమన్నారు. అందుకు అహింస మానవతా శాస్త్రీయ దృక్పథం విలువలు కలిగిన బౌద్ధ ధర్మమే శరణమన్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా బాదేపల్లి సిద్ధార్థ మాట్లాడుతూ బుద్ధుడు చెప్పిన బోధనలతోనే అహింసా శాంతి మార్గంలో పయనించినప్పుడే మనుషులందరూ ప్రతి ఒక్కరు బుద్ధిజం అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బుద్ధిస్టు సొసైటీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగయ్య, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్, కోశాధికారి అశోక్ కుమార్ ,ఉపాధ్యక్షులు బాలకిష్టయ్య ,బిఎస్ఐ నాయకులు రాములమ్మ ,గోపాల్ రాయికంటి రామదాసు పరమేష్ పతేపురం వెంకటయ్య ఉమ్మడి జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బోరు ,కృష్ణయ్య, శ్రీనివాసులు, రవికుమార్, ఆంజనేయులు ,గోవింద,ు ఆశాన్న, బౌద్ధ అభిమానులు పాల్గొన్నారు.

పాతపెన్షన్ సాధనా సంకల్ప రథయాత్ర ప్రారంభం



మహబూబ్ నగర్ : పాత పెన్షన్ సాధన సంకల్పరథయాత్ర ను రాష్ట్ర అధ్యక్షులు జండా ఊపి ప్రారంభించారు. ఆదివారం అలంపూర్ జోగులాంబ అమ్మవారు సన్నిధి జరిగిన సభలో రాష్ట్ర అధ్యక్షులు గంగపురం స్తితప్రజ్ఞ మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు 2లక్షల సీపీఎస్ ఉద్యోగులూ వున్నారని వారి జీవితాలలో పాత పెన్షన్ ఆనందం చూడాలని అన్నారు. జిల్లా అధ్యక్షులు సనాతన బాలస్వామి మాట్లాడుతూ సిపిఎస్ ఉద్యోగుల పెన్షన్ వృద్ధాప పెన్షన్ కన్నా హీనంగా ఉందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ , రాష్ట్ర కోశాధికారి నరేష్,జిల్లా కోశాధికారి రాఘవేంద్ర , జిల్లా బాధ్యులు వెంకటయ్య గౌడ్, గోవర్ధన చారి, జ్ఞానేశ్వర్, మండల బాధ్యులు కృష్ణ రెడ్డి, కేశవ రెడ్డి, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

ఆల్ ఇండియా లోడింగ్ అన్ లోడింగ్ వర్కర్స్ ఫెడరేషన్‌కు కార్మికులు హాజరు

నవతెలంగాణ - తిమ్మాజిపేట

ఆల్ ఇండియా లోడింగ్ అన్ లోడింగ్ వర్కర్స్ ఫెడరేషన్ జాతియ అధ్యక్షులు ఎస్ బాలరాజ్, జాతీయ ప్రధాన కార్యదర్శి కాంబ్లే అధ్వర్యంలో ఆదివారం నాడు జరిగిన ఆల్ ఇండియా లోడింగ్ అన్ లోడింగ్ వర్కర్స్ ఆఫీస్ బేరర్స్ సమావేశం ఏఐటీయూసీ భవన్ న్యూఢిల్లీలో జరిగింది. ఈ సమావేశానికి వివిధ రాష్ట్రాల నుండి హాజరు కాగా తెలంగాణ రాష్ట్రం నుండి నాగర్ కర్నూల్ జిల్లా తిమ్మాజీపేట మండల కేంద్రానికి చెందిన హమాలీ కార్మిక నాయకులు దానం శేఖర్ మధు సుధన్ హాజరయ్యారు. అనేక సంవత్సరాలు పోరాటాలు ఉద్యమాలు చేసి సాధించిన 44 కార్మిక చట్టాలలో 29 కార్మిక చట్టాలను సమూలంగా మార్చేసి పెట్టుబడిదారులకు బంగారు పళ్లెంలో పెట్టి అప్పగించడాన్ని సమావేశం తీవ్రంగా ఖండించారు.

బీజేపీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం

- జిల్లా సదస్సులో కార్మిక సంఘాల డిమాండ్



నవ తెలంగాణ మహబూబ్ నగర్

కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దామని కార్మిక సంఘాల నాయకులు అన్నారు. ఆదివారం సిఐటియు జిల్లా కార్యాలయంలో ట్రేడ్ యూనియన్ల జేఏసీ ఆధ్వర్యంలో జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యవస్థలుగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి యాదయ్య, ఐఎఫ్ టి యు రాష్ట్ర కార్యదర్శి సూర్యం, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి యాదయ్య, సిఐటియు రాష్ట్ర నాయకులు కిల్లే గోపాల్ హాజరై ప్రసంగించారు. క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకోవాలని ,కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధాలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. జూలై 21 నుండి ఆగస్టు 8 వరకు గ్రామ మండల స్థాయి వరకు ప్రచారం నిర్వహించి, బిజెపి కార్మిక వ్యతిరేక విధానాలను కార్మికుల్లో ప్రజల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని తీర్మానించారు. ఆగస్టు 9, 10 తేదీల్లో జిల్లా కేంద్రాల్లో మహా పడవు మహాధర్నా నిర్వహించాలని కార్మిక వర్గానికి వారు పిలుపునిచ్చారు. నరేంద్ర మోడీ నాయకత్వంలోని కార్పొరేట్ అనుకూల కేంద్ర బిజెపి ప్రభుత్వం బరితెగించి కార్మిక ప్రజావ్యతిరేక విధానాలు కొనసాగిస్తుందని వారు ఆరోపించారు. ,జాతీయ సహజ వనరులు, ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా స్వదేశీ విదేశీ కార్పొరేట్లకు అమ్ముతుందని, డిజిలు పెట్రోలు వంటగ్యాసు ఇతర నిత్యావసరకుల ధరలు పెంచి ప్రజల భారాలు వేస్తుందని తెలిపారు. పార్లమెంటులో తనకున్న మందబలంతో మూడు రైతాంగ వ్యతిరేక చట్టాలు నిరంకుశంక ఆమోదించుకున్నప్పటికీ దేశవ్యాప్త కార్మిక కర్షక ఉద్యమంతో ఆ చట్టాలను ఉపసంహరించుకుందని వారు తెలిపారు. 2015లో నరేంద్ర మోడీ పార్లమెంట్లు ఇచ్చిన కనీస మద్దతు ధర నేటికీ అమలు కావడంలేదని, రైతాంగా అనుకూల ప్రభుత్వామని గొప్పలు చెప్పి బీజేపీ ప్రభుత్వం రైతన్నల గురించి మాట్లాడే నైతిక హక్కు కోల్పోయిందని వారు అన్నారు. 2023, 24 కేంద్ర బడ్జెట్లో వ్యవసాయ రంగానికి ఆహార ఉత్పత్తులకు సబ్సిడీలను భారీగా కోత విధించిందని జిడిపిలో విద్యారంగానికి 6శాతం వైద్య రంగానికి రెండు శాతం కేటాయించాలన్న ప్రజా డిమాండ్ ను బేకాతరు చేస్తుందని ,ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమాలపై ఉక్కు పాదం మోపిందన్నారు. రాజ్యాంగబద్ధంగా పౌరులకున్న ప్రాథమిక హక్కు లను సైతం పాతరేస్తుందని .ఉపాధి నిరుద్యోగం అధిక ధరలు ఆకలి అసమానతలు ఆరోగ్య సంరక్షణ లాంటి ప్రాథమిక సమస్య లు పట్టించుకోకపోగా ఈ సమస్యలను మరింత తీవ్ర రూపం దాల్చే ఆర్థిక విధానలను క్రూరంగా అమలు చేస్తుందని ,సామాన్యులపై భారాలు సంపన్నులకు వరాలు అందించే విధంగా బీజేపీ కార్పొరేట్ విధానాలు అమలు చేస్తుందన్నారు. 9 ఏళ్ల మోడీ ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధాల నిరసిస్తూ కేంద్ర కార్మిక సంఘాల పిలుపులో ఈ నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి సాంబశివుడు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రామ్మోహన్, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు రాములు యాదవ్ అధ్యక్ష వర్గంగా వ్యవహరించగా, ఇందులో ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక సంఘాల తరఫున వి కురుమూర్తి, సిఐటియూ పట్టణ నాయకులు రాజ్ కుమార్ ,ఐఎఫ్టియు నాయకులు దేవదానం సిఐటియూ జిల్లా అధ్యక్షులు దిప్లా నాయక్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు సురేష్, ఆంజనేయులు, తిరుపతయ్య, భాగ్యలక్ష్మి, చెన్నయ్య, లలిత, శ్రీనివాసులు, ఆనంద్, శివన్న,రాష్ట్ర నాయకులు వెంకటేష్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. సదస్సులో తీర్మానం ప్రవేశపెట్టగా ఏకగ్రీవంగా ఆమోదించారు. గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలిపారు.

క్రీడలు మానసిక ఉల్లాసం

- రూ.7.79 కోట్లతో అధునాతన మల్టీపర్పస్ స్టేడియం
- సిద్ధమైన ప్రేక్షకుల గ్యాలరీ
- 9 క్రీడలు ఒకే చోట ఇండోర్ స్టేడియం
- జాతీయస్థాయి క్రీడలకు వేదికగా
- ప్రారంభానికి సిద్ధమవుతున్న పాలమూరు ఇండోర్ స్టేడియం



నవ తెలంగాణ మహబూబ్ నగర్

ఆటలు ఆటగాళ్లకు దైనందిన జీవితంలో ఒక భాగం కావాలి. ఆటలు ఆరోగ్యానికే కాదు వినోదం, బుద్ధి వికాసం, చురుకుదనం పెంచడంలో కూడా తోడ్పడుతాయి. ప్రస్తుతకాలంలో పిల్లలు ఎలక్ట్రానిక్ ఆట వస్తువులతో ఎక్కువ సమయం గడపడం వల్ల ఎలాంటి వ్యాయామాలు చేయడం లేదు. ఫలితంగా భవిష్యత్తులో చాలా అనారోగ్యాలు కలిగే అవకాశం ఉంటుందని నిపుణుల అభిప్రాయం. ఉదయమే ఏదో ఒక వాహనంలో పనికి బయలుదేరడం, సాయంకాలం మళ్లీ వాహనంలోనే ఇంటికి రావడం..వచ్చీరాగానే టీవీ, కంప్యూటర్, ఫోన్ ఆటలతో బిజీ.. ఇదీ నేటి దైనందిన జీవితం. అనేక రకాల అనారోగ్య సమస్యలు.. ఆటలంటే శరీరానికి వ్యాయామాన్ని, మెదడుకి ఆలోచనా శక్తిని పెంచే క్రీడలకు వేదిక కాబోతుంది. ప్రభుత్వం జిల్లా కేంద్రంలో 9 క్రీడలు ఒకే చోట ఆడే విధంగా మల్టీ పర్పస్ ఇండోర్ స్టేడియం పనులు పూర్తి చేసుకుని ప్రారంభానికి సిద్ధమవుతుంది.



రూ.7.79 కోట్లతో సౌకర్యాలు.

జిల్లా కేంద్రంలోని క్రీడామైదానంలో 7 కోట్ల 79 లక్షల వ్యయంతో అధునాతనమైన మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం నిర్మిస్తున్నారు. మంత్రి ఎప్పటికప్పుడు పనులను వేగం పెంచాలని మంత్రి నిత్యం అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు. స్టేడియంలో ఫస్ట్ రెండో ఫ్లోర్ గదులు పనులు పూర్తి అయినాయి. లోపల క్రీడలను తిలకించేందుకు రెండు వైపులా సీటింగ్ ఏర్పాటు చేశారు. బాక్సింగ్, టేబుల్ టెన్నిస్ క్రీడా లకు హాళ్లను ఏర్పాటు చేశారు. స్టేడియంలో కలర్ తో పాటు ఎలక్ట్రానిక్ పనులు జరుగుతున్నాయి. సెంట్రలైజ్ ఏసి కండిషన్, ఆడియో సిస్టం పనులు చేపట్టనున్నారు. వీటికి సంబంధించిన జిల్లా యువజన సర్వీసు శాఖ అధికారులు స్టేట్ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణకు ప్రతిపాదనలు పంపించారు.

9 క్రీడలకు ఒకే వేదిక..

ఈ ఇండోర్ స్టేడియం అందుబాటులోకి వస్తే ఒకే చోట 9 క్రీడలు ఆడే విధంగా మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఇండోర్ స్టేడియంలో వెయిట్ లిఫ్టింగ్, జూడో, కబ్బడి, షటిల్ బ్యాడ్మింటన్, లాను టెన్నిస్, టెన్నికాయిట్, వెయిట్ లిఫ్టింగ్, బాక్సింగ్, టేబుల్ టెన్నిస్ తదితర క్రీడలు ఆడే క్రీడాకారులకు మంచి అవకాశాలు కల్పిస్తున్నారు. ఈ మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడా పోటీలకు వేదిక మారే అవకాశం ఉన్నది.

ఇండోర్ స్టేడియం ప్రారంభానికి సిద్ధం చేస్తున్నాం

మంత్రి శ్రీనివాస్ గౌడ్ చొరవతో చేపట్టిన ఇండోర్ స్టేడియం పనులు చకాచకా పూర్తి చేస్తున్నాం. క్రీడాకారులకు అన్ని రకాల సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయి. నిష్ణాతులైన శిక్షణ మాస్టర్స్ వస్తారు. అందుబాటులోకి వస్తే అంతర్జాతీయ క్రీడలకు వేదిక అయ్యే అవకాశం ఉన్నది.

ఎస్ శ్రీనివాస్ ,డివైఎస్ఓ
మహబూబ్ నగర్ జిల్లా.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

హక్కుల కోసం సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ నాయకులు అన్నారు. ఆదివారం భూత్పూర్ మండల కేంద్రంలో జరుగుతున్న గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె శిబిరాన్ని సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లే గోపాల్, జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, జిల్లా ఉపాధ్యక్షులు వి. కురుమూర్తి, ఇఫ్ట్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దేవదానం, సాంబశివుడు సందర్శించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులను పర్మనెంట్ చేయాలన్నారు.కనీస వేతనం 26,000 ఇవ్వాలని, ప్రమాదవశాత్తు చనిపోయిన కార్మికుని కుటుంబానికి 10 లక్షలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. దహన చర్యలకు 30 వేలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. మల్టీపర్పస్ విధానాన్ని ,నాలుగు 4 లేబర్ కోడులను రద్దు చేయాలని, ఈ ఎస్ఐ,పిఎఫ్ గ్రాట్యుటీ కార్డులను ఇవ్వాలని డిమాండ్ చేశారు గ్రామపంచాయతీ కార్మికులు పచ్చదనం పరిశుభ్రత చేయడం వల్ల రాష్ట్ర ప్రభుత్వం 19 అవార్డులు తీసుకుందన్నారు. అవార్డులు తీసుకోవడమే గాని గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు పెంచకుండా వారి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ఇకనైనా ప్రభుత్వం వెంటనే దిగివచ్చి కార్మికులు పెట్టిన డిమాండ్ ను తగువిధంగా పరిశీలించి సమ్మెను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో సమ్మెను ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి వెంకటేష్ గౌడ్ సీఐటీయూ నాయకులు రాజ్ కుమార్, కేశవులు, భూత్పూర్ మండలం అధ్యక్ష కార్యదర్శులు మహబూబ్, జి నారాయణ, తదితర కార్మికులు పాల్గొన్నారు.

బాలానగర్ : తమ సమస్యలు ప్రభుత్వం పరిష్కరించకపోవడంతో 12వ రోజు గడుస్తున్నప్పటికీ పంచాయతీ కార్మికులు కారోబార్లు ఆదివారం బాలానగర్ మండల కేంద్రంలో భిక్షాటన నిర్వహించారు. మా సమస్య ఎప్పుడు పరిష్కారం అవుతుందో తెలియని పరిస్థితిలో ఉన్నామని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జాతీయ రహదారి ప్రక్కన వంటావార్పు చేసుకుని కాలం గడుపుతున్నట్లు పంచాయతీ కార్మికులు తెలిపారు. ట్రై బజార్ వ్యాపారి గ్రామ కార్యదర్శి ప్రైవేట్ కూలీలను పెట్టి సంత బజార్లు శుభ్రం చేస్తున్నారని ఎక్కడి చెత్త అక్కడ పేరుకుపోవడంతో దుర్గంధం వాసన వెదజల్లుతుందని కాలనీవాసులు తెలిపారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని స్థానికులు కోరారు.



నవతెలంగాణ వనపర్తి 2 సోమవారం 17 జులై 2023

పుట్టగొడుగుల్లా.. ఫ్లెక్సీలు



ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలో బోనాల పోచమ్మ పండుగ సందర్భంగా ప్రధాన రోడ్ల ,కూడలి మరియు పోచమ్మ దేవస్థానం దగ్గర వివిధ పార్టీల నాయకులు అభిమానుల ఫ్లెక్సీలు పుట్టగొడుగుల్లా వెలిశాయి. ఫ్లెక్సీ విషయమై ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ పట్టణ ప్రజలు, వివిధ రకాల రాజకీయ నాయకులకు ముఖ్య తెలియజేయడమేమనగా పట్టణంలోని ముఖ్య స్థలాలలో కూడలిలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయదలిస్తే సంబంధిత రుసుము మున్సిపల్ కార్యాలయంలో చెల్లించి అనుమతి తీసుకోవాలని లేనిచో బ్యానర్లు నోటీసు ఇవ్వకుండా తొలగించి పురపాలక చట్టం 2019 ప్రకారం చర్యలు తీసుకోబడునని, అలాగే అనుమతిలేని బ్యానర్లు ,ప్రింట్ ముద్రించిన, ప్రింటింగ్, బ్యానర్ల షాపులను సీజ్ చేయబడుతుందని తెలుపడం కోసమెరుపు.

కాలువ పూడికతీత



ఆత్మకూర్ : ఆత్మకూరు మండలంలోని రేచింతల గ్రామంలో ఆదివారం గ్రామంలోని కొత్త కాలువను గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పుడికతీత పనులు చేపట్టారు. గ్రామంలో గత కొంత కాలం నుంచి కాలువ పూడుకపోవడంతో గ్రామాల్లోని ప్రజలకు వర్షపు నీరు నిలవడంతో ఇబ్బంది కలిగేది .దీంతో ఇబ్బందులను పరిశీలించిన గ్రామ పంచాయతీ ఆదివారం కాలువ పూడిక తీశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సరోజ రాఘవేందర్ , ఎంపీటీసీ అలివేలు బీసన్న, మాజీ సర్పంచ్ కుమారుడు లక్ష్మణరావు ,గ్రామస్తులు భాస్కర్ ,రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

40 ఏళ్లుగా కార్మికులు వెట్టి చాకిరీ

- 18న మంత్రి నిరంజన్ రెడ్డి నివాసం ముట్టడి
- జేఏసీ జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో నేతలు



నవతెలంగాణ - వనపర్తి

40ఏళ్లుగా గ్రామ పంచాయతీ కార్మికులు రాష్ట్ర ప్రభుత్వ ఆదీనంలో చాలీచాలని జీతాలతో వెట్టి చాకిరీ చేస్తున్నారని గ్రామ పంచాయతీ వర్కర్స్ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ అరుణ్ కుమార్ అభిప్రాయపడ్డారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేదంటే సమ్మెను ఉధృతం చేస్తామని జేఏసీ జిల్లా విస్తృత స్థాయి సమ్మాశం తీర్మానం చేసింది. ఆదివారం తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా సీఐటీయూ కార్యాలయంలో జేఏసీ సమావేశం వెంకటేష్, కురుమయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో జేఏసీ జిల్లా చైర్మన్ ప్రసాద్, జేఏసీ జిల్లా కార్యదర్శి ఎం.రాజు, ముఖ్య అతితులుగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట అంజనేయులు, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు , గ్రామ పంచాయతీ వర్కర్స్ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ అరుణ్ కుమార్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఉద్యోగులు గత 40 సంవత్సరాలుగా అతి తక్కువ వేతనాలతో నిత్యం పారిశుద్ధ్య పనులు చేస్తున్నారన్నారు. మంచినీటి సరఫరా తదితర అనేక పనులలో గ్రామాలను ఉంచుతూ తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సేవ చేస్తున్నారని గుర్తు చేశారు. గ్రామ పంచాయతీల కార్మికుల సమస్యలు పరిష్క రించకపోవడం వల్లే నిరవధిక సమ్మె చేయాల్సి వచ్చిందని తెలిపారు. రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు.. జూలై 18 న ఉదయం 9 గంటలకు వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి ఎస్. నిరంజన్ రెడ్డి క్యాంప్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టాలని కార్మికులకు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి అధికారులను పంపుతూ స్పెషల్ డ్రైవ్ పేరుతో గ్రామాలలో నాలుగు రోజులుగా కొత్తగా కార్మికులను పెట్టి పనులు చేయాలని అధికారులను ఆదేశించిందని పేర్కొన్నారు. గ్రామాలలో తాము చేసే పని ఇతరులతోటి చేయిస్తే తక్షణమే అడ్డుకుంటామని, తమ పొట్ట మీద కొట్టొద్దని వివరిస్తామని, రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించాలని సూచించారు. ఈ నెల 18న ఎమ్మెల్యేల ఇంటిముందు ధర్నా, వినతిపత్రం 19న మండల కేంద్రాల్లో ప్రజాసంఘాలు సామాజిక సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం, 20న టెంట్ల వద్ద కుటుంబ సభ్యులతో నిరసన దీక్ష, 21న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా, వినతిపత్రం సమర్పణ చేయాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించిందని తెలిపారు. ప్రభుత్వం అప్పటికి సమస్యలు పరిష్కరించకుంటే రాష్ట్ర జీఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా మంచినీటి సరఫరా నిలుపుదల చేస్తామని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జేఏసీ నాయకులతో చర్చలు జరిపి 51 జీవో సవరణ చేయాలన్నారు. మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలని, పీఆర్సీలో నిర్ణయించిన మినిమం బేసిక్ 19000 వేతనంగా చెల్లించాలన్నారు. ఆలోపు జీవో నెంబర్ 60 ప్రకారం స్వీపర్లకు రూ.15,600 పంప్ ఆపరేటర్లు ఎలక్ట్రిషన్ డ్రైవర్ కారోబార్ బిల్ కలెక్టర్లకు రూ.19,500 నిర్ణయించాలని కారోబార్ బిల్ కలెక్టర్లను సహకార దర్శులుగా నియమించాలన్నారు. విధి నిరహణలో మరణించిన కార్మిక కుటుంబాలకు రూ.10 లక్షల నష్టపరిహారం చెల్లించాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని గ్రామ పంచాయతీ సిబ్బంది అందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో మరణించిన కార్మికుల దహన సంస్కరణలకు రూ. 30,000 చెల్లించాలన్నారు. ఎనిమిది గంటల పని అమలు చేయాలని, వారాంతపు సెలవులు, పండుగ సెలవులు ,జాతీయ ఆర్జిత సెలవులు అమలు చేయాలన్నారు. కార్మికులపై వేధింపులు అక్రమ తొలగిల ఆపాలని డిమాండ్ చేయడం చేశారు. ఈ జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శులు గోపాకృష్ణ, ఎస్.రాము, ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు రాజు, గణేష్, గ్రామ పంచాయతీ జేఏసీ నాయకులు శ్రీను, భాస్కర్, సుబ్బయ్య, లక్ష్మి నారాయణ, హన్మంతు నాయక్, వెంకటేష్, గట్టమ్మ, కరీం తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం



వీపనగండ్ల : మండల కేంద్రానికి చెందిన కొట్టం తెలుగు రవి రెండు కిడ్నీలు పనిచేయక అనారోగ్యంతో బాధపడుతూ ఉన్నాడు. ఆరోగ్యం బాగు చేయించుకొనుటకు రూ.15 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని వైద్యులు చెప్పడంతో ఆర్థిక పరిస్థితులు బాగా లేకపోవడంతో తీవ్ర ఆవేదనకు గురి కావడం జరుగుతుంది. వీపనగండ్ల గ్రామానికి చెందిన డ్రైవర్స్అండ్ ఓనర్స్ ఆధ్వర్యంలో దాదాపు రూ. 50 వేల నగదును పోగు చేసి బాధితుడు రవి కుటుంబానికి అందజేశారు. మానవత దృక్పథంతో సాయం చేసిన డ్రైవర్ ఓనర్స్‌కు రవి కృతజ్ఞతలు తెలిపారు. దాతలు సహకరించాలని బాధితుడు వేడుకుంటున్నారు.

ఫోన్ రికవరీ..

ఆత్మకూర్ : ఆత్మకూరు పట్టణంలో స్థానిక పోలీస్ స్టేషన్‌లో గత కొన్ని రోజుల కిందట ఆరేపల్లి గ్రామానికి చెందిన సాయికుమార్ తన సెల్ ఫోన్ పోగొట్టుకున్నాడు. పోలీసుల సహాయంతో ఎస్సై నరేందర్ ఆధ్వర్యంలో ఆదివారం ఫోన్‌ను బాధితుడికి అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సురేందర్ మాట్లాడుతూ ప్రజలు ఎవరైనా తమ ఫోన్ దొంగలించబడిన లేదాఎవరైనా ఎత్తుకుపోయిన వారు CEIR పోర్టల్ ద్వారా వాటి నెంబర్‌ను www.ceiv.gov.inవైబ్ సైట్ లోకి వెళ్లి అందులో పూర్తి వివరాలు పొందపరచాలని సూచించారు. అలా చేసినట్లయితే త్వరగా వారి మొబైల్ ఫోన్ పట్టుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు CEIR నూతన అప్లికేషన్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



బీమా.. ధీమా..!

- రూ.5 లక్షల సాయం
- కొత్త రైతులకు పథకం వర్తించేలా నిర్ణయం
- ఆగస్టు 5 వరకు దరఖాస్తుల ఆహ్వానం
- ఐదేళ్లలో 2,858 మందికి రూ.142.9 కోట్లు లబ్ధి



నవ తెలంగాణ వనపర్తి :

2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత వ్యవసాయం సంబురంగా సాగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి పెద్దపీట వేయడంతో రైతులు ధీమాగా ఉంటూ వ్యవసాయాన్ని పండుగలా చేసుకుటున్నారు. పెండింగ్‌లో ఉన్న ఎంజీకేఎల్ఐ వంటి ప్రాజెక్టులు పూర్తి చేశారు. మిషన్ కాకతీయతో చెరువులకు నీళ్లొది పునరుజ్జీవంపోశారు. రైతులకు రైతుబంధు, వ్యవసాయానికి 24 గంటల విద్యుత్, రైతు వేదికలు, సకాలంలో విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందుబాటులో ఉంచడం, పండించిన ధాన్యాన్ని సొంతూళ్లలోనే అమ్ము కునేలా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం వంటి వసతులన్నీ ప్రభుత్వ యంత్రాంగం ఏర్పాటు చేస్తోంది. దీంతో మారుమూల ప్రాంతాల్లో ఉండే చిన్న, సన్నకారు రైతులంతా వ్యవసాయంపై ఆసక్తి చూయిస్తున్నారు.

2018 నుంచి రైతు బీమా అమలు..

2018లో రైతుల కోసం ప్రత్యేంగా రాష్ట్ర ప్రభుత్వం 'రైతుబీమా' పథకాన్ని తీసుకొచ్చింది. 18నుంచి 59 సంత్సరాల్లోపున్న రైతులందరికీ ఈ పథకాన్ని వర్తింప జేస్తోంది. పథకం ప్రారంభైన తొలిఏడాది ఒక్కో రైతుకు రూ.2,271.50 చొప్పున ప్రభుత్వం ఎల్ఐసీకి బీమా మొత్తం చెల్లించింది. 2019 నుంచి రూ. ఒక్కో రైతుకు రూ.3,555.94 చొప్పున చెల్లిస్తోంది. ఫలితంగా రైతును కోల్పోయిన కుటుంబం బీమా మొత్తం రూ.5 లక్షలు పొంది ఏదో రకంగా ఉపాధి పొందుతోంది. పిల్లల చదువులు, కుటుంబ జీవనం, ఏదైనా ఉపాధి రంగంలో రాణించడానికి రైతు బీమా డబ్బులతో బాధిత కుటుంబాలు ఉపాధి పొందుతున్నాయి.

22 వేల మంది బీమాకు దూరం ..

వనపర్తి జిల్లాలో మొత్తం లక్షా 80 వేల మంది రైతులు జిల్లాలో పట్టాదారు పాస్తుకాలను కలిగి ఉన్నారు. అందులో ప్రధానంగా ఇప్పటి వరకు దాదాపు 22వేల మంది రైతులు రైతు బీమాకు దూరంగా ఉన్నారు. 2022-23 సంవత్సరానికి గానూ 1,01,522 మంది రైతులు బీమాకు అర్హత పొందాల్సి ఉంది. అలాగే 2022-23 సంవత్సరంలో కొత్తగా 10,420 మంది పట్టాదారు పాసు పుస్తకాలు పొందారు. వీరంతా బీమాకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంది. వీరితో పాటు గతేడాది 12,642 మంది రైతులు బీమాకు దరఖాస్తు చేయించుకున్న వారు ఉన్నారు. రెండు సంవత్సరాలకు గానూ 22,882 మంది బీమాకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంది. ఆరు రోజుల్లో కేవలం 1052 మంది మాత్రమే ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకున్నారు. జిల్లా వ్యాప్తంగా లక్షా 24 వేల 577 మంది రైతు బీమాకు అర్హత పొంది ఉన్నారు. మిగతా 18 ఏళ్లలోపు 55,423 మంది రైతులు బీమాకు అర్హత కోల్పోయినవారున్నారు.

ఆగస్టు 5 వరకు దరఖాస్తుల ఆహ్వానం..

కొత్తగా 18ఏండ్లు నిండిన పట్టాదారు పాసుపుస్తకాలు పొందిన రైతులకు బీమా పథకంలో చేరేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఈ పథకాన్ని జూలై 10వ తేదీ నుంచి ఆగస్టు 5వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరి ంచనుంది. దీనికోసం రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్‌కార్డు, బ్యాంక్ ఖాతా జిరాక్స్‌లను ఏఈవోలకు అందించి వివరాలను నమోదు చేయించుకోవాలి. తమ నామినీల బ్యాంకు ఖాతా పుస్తకం, ఆధార్‌కార్డు జిరాక్స్‌లు అందించాలి. గ్రామాల్లో ఏఈవోల ద్వారా అవగాహన కల్పిస్తున్నారు.

2858 మంది రైతులకు లబ్ధి..

ప్రతి ఏడాది ఆగస్టు నుంచి వచ్చే ఏడాది జూలై వరకు ఈ పథకాన్ని వర్తింపజేస్తున్నారు. 2018 నుంచి ఇప్పటి వరకు 2858 మంది రైతులు చనిపోయారు. వారి కుటుంబాలకు ఈ ఐదేళ్లలో ప్రభుత్వం రూ.142.9 కోట్ల బీమాను చెల్లించి ఆదుకుంది. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.

సంవత్సరం	లబ్ధిదారులు	రూ.కోట్లల్లో
2018	473	23.65
2019	511	25.55
2020	730	36.50
2021	635	31.75
2022	509	25.45
మొతం	**2858**	**142.9**

అర్హులందరికీ బీమా వర్తించేలా చూస్తాం..



2023 జూన్ 18 వరకు పట్టాదారు పాసు పుస్తకం కలిగి ఉండాలి. గుంట పొలం నుంచి ఐదెకరాల్లోపు భూమి కలిగిన పట్టాదారు రైతులను స్వయంగా ఏఈవోలు కలిసి నమోదు చేయాలని ప్రభుత్వం నిర్ణయి ంచింది. ఇన్‌టైం లోపు అర్హులందరికీ బీమా వర్తించేలా చర్యలు తీసుకుంటాం.

– సుధాకర్‌రెడ్డి, డీఏవో, వనపర్తి.

సమిష్టి కృషితో దర్గా నిర్మాణం



ఆత్మకూరు : అమరచింత మండలంలోని సింగంపేట గ్రామంలో సమిష్టి కృషితో దర్గా నిర్మాణం చేపట్టారు. దాదాపు కొన్ని వందల సంవత్సరాల క్రితం వేప చెట్టు కింద నిర్మించిన దర్గా గత కొన్ని రోజుల క్రితం వీచిన గాలులతో చెట్టు కూలి పోవడంతో దర్గా కూలిపోయింది. దీంతో గ్రామస్తులు చందరూపకంగా అందరూ కలిసికట్టుగా డబ్బులు సమకూర్చి దర్గా నిర్మాణం చేపట్టారు. ఈ గ్రామంలో ఉండేది 1200 జనాభా అయితే వాటిలో మైనార్టీ ముస్లింకుటుంబం ఒక్క కుటుంబం అయితే అందరూ ఇతరులే అయినా ఎక్కువగా పీర్ల పండుగకు కలిసి మెలిసి పండుగ నిర్వహిస్తారు. దర్గా నిర్మాణం కూడా అందరూ కలిసి నిర్మించడంతో సమైక్యకు ప్రతి రూపంగా చెప్పవచ్చు. భారత రాజ్యాంగంలో పేర్కొన్న విధంగా భారత దేశంలో సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య,గణతంత్ర, రాజ్యాంగ నిర్మించుకున్నము అనే పదాలు లౌకిక త త్వాన్ని పెంపొందిస్తున్నాయి. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 15 ప్రకారం మతం, కులం, లింగం, పుట్టుక ప్రదేశాల వివక్షత నిషేధించబడినది. అదే విధంగా ఆర్టికల్ 19 ప్రకారం భావ ప్రకటన స్వేచ్ఛ ఇవ్వబడినది, కానీ ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా ఉండకూడదు. ఆర్టికల్ 13 ప్రకారం భారత పౌరులకు కల్పించిన ప్రాథమిక హక్కులలో ఎవరు ఏ మతైన స్వీకరించవచ్చు, ఆచరించవచ్చు అనుస రించవచ్చు ,అనే విధానాన్ని రూపొందించబడినది. దేశంలో ఏ మత ఆధారంగా ప్రభుత్వం నడవదు ఏ మతాన్ని అనుసరించడానికి అయినా ఏ మతాన్ని అనుసరి ంచకపోవటానికైనా ప్రతి ఒక్క పౌరుడికి హక్కు ఉంటుందని, ప్రభుత్వం ఏ ఒక్క మతానికి ప్రాముఖ్యత ఇవ్వదు. మతం అనేది జీవన విధానం అని ప్రాచీన గ్రంథాల వలన తెలుస్తోంది. దీన్ని బట్టి మనిషి తన దైనందిక జీవన విధానం మనసు సంతృప్తి కొరకు జీవన విధానాన్ని సంతృప్తి పరచుకోవడానికి రూపొందించుకోవడంలో మతాన్ని ఆచరిస్తాడు .అనేది ఉచ్చరిస్తుంది. విద్య మనోవిజ్ఞాన శాస్త్రజ్ఞుల ప్రకారం పుట్టుకతో శిశువుకు కుల, మతాలు తెలియవని తాను పెరిగే కొద్దీ అమూర్త ఆలోచనలు బాల్యంలో ఉంటుంది, మూర్త భావనలు తనకు కనులకు కనిపించేది, తాను వినేది ఆచరించేది, వ్యక్తి పెరిగే కొద్దీ ఆరంభం అవుతుంది ,అప్పుడు తాను పుట్టిన కుటుంబ సభ్యులతో పరిసరాలు స్నేహితులతో సమాజంలో బ ట్టి తనకు తానుగా నిర్ణయించుకుంటాడనేది మనోవిజ్ఞాన శాస్త్రజ్ఞుల ప్రకారం తెలుస్తుంది. పుట్టిన మనిషి ఒక కులం మతం లో పుట్టి పెరిగే జీవన విధానంలో అనేక మార్పులకు గురి కావచ్చు తాను ఆచరించే హక్కు ఉన్నందున ఏ మతంలోని స్వీకరించవచ్చు. పుట్టుకతో కులమతాలు రావు అనేది తెలియపరుస్తున్నారు. ఒక మనిషి అనారోగ్యం అయినప్పుడు గ్రామీణ ప్రాంతాల్లో గుడిలో, దర్గాలు, చర్చీలకు అన్నింటికీ వెళతారు.. అదేవిధంగా ఆసుపత్రికి వెళతారు ,అక్కడ కులమతాలు భేదాలు లేకుండా ఆరోగ్యాన్ని వైద్యులతో మంచిగా చేయించుకుంటారు. ప్రముఖ గేయ రచయిత అందెశ్రీ తెలియజేసినట్లు మనిషికి మతం కన్నా మానవత్వం మిన్న అనేది ముఖ్యం. మనిషి తన తోటి మనిషి అనారోగ్యానికి గురైనప్పుడు స్పందించే హృదయం ఉండాలే తప్పా రాను రాను మనుషుల్లో మానవత్వం కనుమరుగవుతుందని గేయ రచనలో పేర్కొన్నారు. మనసిలో స్వార్థం పెరిగిపోతుందని తెలిపారు. మతం కన్నా మానవత్వం పరిమళించాలని కోరుకుందాం.

గురుకుల విద్యార్థికి పాము కాటు

- ప్రిన్సిపాల్ నిర్లక్ష్యం.. విద్యార్థి పరిస్థితి విషమం



కొత్తకోట : కొత్తకోట మండల పరిధిలో ఉన్న వీపనగండ్ల గురుకుల పాఠశాల విద్యార్థికి శనివారం రాత్రి 10 గంటల సమయంలో పాము కాటు వేసింది. ప్రిన్సిపాల్‌కు సమాచార అందించిన నిర్లక్ష్యంతో రాత్రి అంతా హాస్టల్ రూమ్‌లో పండుకోబెట్టి తెల్లవారుజామున 5 గంటల ప్రాంతంలో విద్యార్థి పరిస్థితి విషమించడంతో తోటి విద్యార్థులు పాఠశాల సిబ్బందికి తెలిపిన తర్వాత ఆసుపత్రికి విద్యార్థిని తరలించారు. రాత్రి జరిగిన సంఘటన ప్రిన్సిపాల్ దయాకర్ వెంటనే స్పందించకుండా పాముకాటుకు గురైన విద్యార్థి పట్ల నిర్లక్ష్యం వహించడమే కాకుండా ఆసుపత్రి కూడా ఆలస్యంగా తరలించి తల్లిదండ్రులకు ఉదయం ఎనిమిది గంటల సమయంలో ఆలస్యంగా సమాచారం ఇవ్వడం పట్ల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న విద్యార్థిని వాచ్ మేన్ మాత్రమే వెంబడి పంపి చికిత్స పొందుతున్న విద్యార్థిని ఇప్పటి వరకు ప్రిన్సిపాల్ పట్టించుకోలేదు తల్లిదండ్రులు బంధువులు ఫోన్ చేసిన లిఫ్ట్ చేయకుండా నిర్లక్ష్యం చేయడం పట్ల పలువురు విమర్శిస్తున్నారు. విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడే బాధ్యత ప్రిన్సిపాల్ పై ప్రభుత్వం పెట్టింది కానీ ఇలాంటి నిర్లక్ష్య విధులు నిర్వహించే ప్రిన్సిపాల్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని తల్లిదండ్రులు బంధువులు కోరుతున్నారు.

ఒంటరి మహిళపై దాడి..

కేసు నమోదు

పెబ్బేరు : పెబ్బేరు పురపాలక కేంద్రంలో ఇంట్లో ఒంటరిగా ఉన్న మహిళపై ఓ వ్యక్తి దాడికి యత్నించిన సంఘటన పెబ్బేరు పురపాలక కేంద్రంలో ఆదివారం చోటు చేసుకుంది. ఎస్సై జగదీష్ రెడ్డి అందించిన వివరాల ప్రకారం.. భూ యాదిపూర్ గ్రామానికి చెందిన కావలి సంధ్య భర్త రాజు గత కొంతకాలంగా భర్తతో విడిపోయి ఒంటరిగా పెబ్బేర్ లో పాత పోస్ట్ ఆఫీస్ సమీపంలో ఉంటుందని అన్నారు. ఆదివారం ఉదయం కొత్తకోట మండలం మీరాసి పల్లె గ్రామానికి చెందిన కురుమన్న అనే వ్యక్తి ఇంట్లోకి ప్రవేశించి సంధ్య గొంతుపై టవల్తో భిగించగా ఆమె కేకలు వేయడంతో కుట్టు మిషన్‌పై ఉన్న కత్తితో మహిళపై దాడి చేసినట్లు ఎస్ఐ తెలిపారు. మహిళలకు కత్తి కాట్లు పడడంతో చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలి

– బార్ అసోసియేషన్ అధ్యక్షులు మోహన్ కుమార్ యాదవ్





నవతెలంగాణ - వనపర్తి

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వనపర్తి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు మోహన్ కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట చేపట్టిన జీపి కార్మికుల సమ్మె ఆదివారానికి 11వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా సమ్మెకు సంఘీభావంగా మోహన్ కుమార్ యాదవ్ పాల్గొని ప్రసంగించారు. గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేల ఇవ్వాలన్నారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కార్మికులను పర్మినెంట్ చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని తదితర డిమాండ్లన్నీ పరిష్కరించదగినవేనని అభిప్రాయపడ్డారు. వారి న్యాయమైన సమ్మెకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ఐలు (ఆల్ ఇండియా లాయర్స్ అసోసియేషన్) సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వనగంటి నాగేశ్వర్ మాట్లాడుతూ.. గ్రామ పంచాయితీ కార్మికుల యోగ క్షేమాలు చూసుకోవాల్సిన బాధ్యత పాలక ప్రభుత్వాలదని తెలిపారు. కార్మికుల సమస్యలు పరిష్కరించేతవరకు కార్మిక పోరాటానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈ నెల 18న ఎమ్మెల్యే ఇంటి ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తున్నామని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ తెలిపారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మెకు మద్దతుగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వర చారి సంఘీభావం తెలిపి కార్మికులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ సంఘం జిల్లా అధ్యక్షులు పురుషోత్తం, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు, సీఐటీయూ నాయకులు మద్దిలేటి ,ఐఎఫ్‌టీయూ వనపర్తి జిల్లా నాయకులు గణేష్, కుర్మయ్య. సీఐటీయూ నాయకులు బాలకొండ నాగరాజు , నాగన్న , మిద్దె రాములు, ప్రమీల, శాంతమ్మ , వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

పర్మినెంట్ చేయాలి : సీఐటీయూ జిల్లా కార్యదర్శి

కొత్తకోట : రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేసి 11వ పీఆర్సీలో నిర్ణయించిన వేతనం రూ. 19000 చెల్లించాలని సీఐటీయూ వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట ఆంజనేయులు డిమాండ్ చేశారు. ఆదివారం కొత్తకోటలో జరుగుతున్న గ్రామపంచాయతీ సమ్మె 11వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన పాల్గొని ప్రసంగించారు. గ్రామీణ ప్రాంతంలో పనిచేస్తున్న కార్మికులకు శ్రమకు తగ్గ ఫలితం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జీఓ నెంబర్ 51 ను సవరించాలని మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం గ్రామపంచాయతీ సమస్యలను పరిష్కరించుకుంటే గ్రామీణ ప్రాంతాల్లో కరెంటు, మంచి నీటిని బంధు చేయడానికి వెనుకాడబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, ఐఎఫ్‌టీయూ నాయకులు అరుణ్ కుమారు, హనుమంతు, ప్రసాదు, రాజు, భాస్కరు, నాగేష్, సహదేవుడు, బుజ్జన్న, కరీం తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసి విద్యార్థులకు యూనిఫారం, నోటు పుస్తకాల వితరణ

నవతెలంగాణ - అచ్చంపేట రూరల్

అచ్చంపేట పట్టణంలోని వనవాసీ సేవా ప్రకల్ప బాలుర హాస్టల్ విద్యార్థులకు అచ్చంపేట మండల ఎంపీపీ శాంతాబాయి లోక్యా నాయక్, డాక్టర్ శ్రీకాంతులు యూనిఫాంలు, నోట్ పుస్తకాలను వితరణ చేసినట్లు పాఠశాల సహా ప్రధానాచార్యులు మంతటి క్రాంతి కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అచ్చంపేట పట్టణంలో గల శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలకు అనుబంధంగా నడుస్తున్న వనవాసి సేవా ప్రకల్ప బాలుర హాస్టల్ లో ఆదివారం ఏకల్ విద్యాలయ ఆచార్యులకు ప్రశిక్షక్ వర్గ జరిగిందని పాఠశాల సహా ప్రధానాచార్యులు మంతటి క్రాంతి కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ లోక్యనాయక్,డాక్టర్ శ్రీకాంత్ లు హజరై హాస్టల్ విద్యార్థులకు యునిఫాంలు,బెడ్ షీట్లు,నోట్ పుస్తకాలు డొనేట్ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో లోక్య నాయక్, డాక్టర్ శ్రీకాంత్ ,మిర్యాల సుధాకరయ్య, గార్లపాటి పాండురంగం, కోట భాస్కర్, కట్టా ప్రభాకర్ రెడ్డి, కేతేపల్లి వెంకటేష్, దేవపూజ సుధాకర్, ఇందిరమ్మ, రఘుపతి, క్రాంతి కుమార్, ఉదయ కుమారి పాల్గొన్నారు.



18న విద్యుత్ సమస్యలపై ప్రత్యేక కోర్టు

నవతెలంగాణ- కల్వకుర్తి టౌన్



ఈనెల 18వ తేదీన కల్వకుర్తి పట్టణంలోని విద్యుత్ ఏడిఈ కార్యాలయం ఆవరణలో విద్యుత్ దీర్ఘకాలిక సమస్యలపై ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేస్తున్నట్లు స్థానిక ఏ ఈ శ్రీనివాస్ తెలిపారు. విద్యుత్ వినియోగ దారుల సమస్య పరిష్కార వేదిక ఆధ్వర్యంలో ఉదయం 11 గంటలకు ఈ కార్యక్రమం ఉంటుందని ఏవైనా సమస్యలు ఉంటే వినియోగ దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యుత్తు వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

రైతు పెట్టుబడి కోసం ఆర్థిక సహాయం

నవతెలంగాణ పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని పాత యాపట్ల గ్రామంలో ఆర్‌డిటి సంస్థ ఆధ్వర్యంలో రైతులకు పెట్టుబడి సహాయంగా 6000 రూపాయలచెక్కులను ఆర్‌డిటి సంస్థ ఈసిడి మెంబర్ ఎం సురేష్ కుమార్ ఆదివారం రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డిటి ఈ సి డి మెంబర్ ఏం సురేష్ కుమార్ మాట్లాడుతూ ఆర్డీపీ సంస్థ ద్వారా పేద రైతుకు 6000 రూపాయలు ఇచ్చి ఆర్థికంగా ఆదుకుంటుందని ఆయన అన్నారు. ఈ సదవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కొల్లాపూర్ ఆత్మ చైర్మన్ యాపట్ల మాజీ సర్పంచి సీతారాం నాయక్, గ్రామ యువకులు ఏదుల కృష్ణ గౌడ్,పెరుగు విష్ణు,రాము రైతులు మహేశ్వరం, రాజాలు, ముద్ర గోలకృష్ణ, గొల్ల నీలమ్మ, కృష్ణమ్మ, అలివేల, సుగుణమ్మ ప్రాల్గొన్నారు .

మైసమ్మ దేవతను దర్శించుకున్న మార్కెట్ కమిటీ చైర్మన్

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని నాయనోనిపల్లి గ్రామ శివారులో వెలసిన మైసమ్మ దేవతను కొల్లాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కిషన్ నాయక్ ఆదివారం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట ఎంపీటీసీ అమృత్ నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ చటమోని బాలయ్య, మేకల చంద్రయ్య, పెబ్బేటి చిన్న బాలయ్య, ఎం సత్యనారాయణ, బోదాసు నిరంజన్, ఇట్టే గాల్ రెడ్డి, నాగయ్య ,వెంకటస్వామి తదితరులు ఉన్నారు.

రజక వృత్తిదారుల సంఘం మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ -పెద్దకొత్తపల్లి

తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం పెద్దకొత్తపల్లి మండల సమావేశంమండల కేంద్రంలోని హై స్కూల్ గ్రౌండ్ లో అధ్యక్షులు ఇంద్రకంటి అలీఅక్బర్ అధ్యక్షత నిర్వహించినట్లు మండల రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు శాలిశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికిజిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు, పెద్దాపురం శాలీశ్వర్, కొత్ర నవీన్ కుమార్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వీరి సమక్షంలో మండల తెలంగాణ రజక వృత్తిదారుల ఎన్నిక ఏకగ్రీవంగా జరిగినట్లు ఆయన తెలిపారు. గౌరవ అధ్యక్షులుగాయాస కురుమయ్య, మండల అధ్యక్షులుగా ఇంద్రకంటి అలీఅక్బర్, ప్రధాన కార్యదర్శిగా యాస రామ చంద్రయ్య ఉపాధ్యక్షులుగా ఇంద్రకంటి బాలస్వామి, మొగిలి నాగరాజు, తిప్పరాజు మల్లేష్, సహాయ కార్యదర్శులుగా యాస ఏబుజ్జి, తిప్పరాజు ఆంజనేయులు, వై కృష్ణయ్య, సి చెన్నయ్యలు,సభ్యులుగా యాస, శివకుమార్, టి బాలస్వామి, టి, ఆంజనేయులు, యాస తిరుపతయ్య15 మంది సభ్యులతో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు షాలిశ్వర్, కోత్ర నవీన్ తెలిపారు.

కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటాం

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని కల్వకోలు గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ అబ్దుల్ హస్సన్ అనే కాంగ్రెస్ కార్యకర్త ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ లో మరణించారు. విషయం తెలిసిన టిపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వరరావు మృతుని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతుడు హుస్సేన్ కు నలుగురు ఆడపిల్లలు ఒక కుమారుడు ఉన్నారని భార్య తెలుపగా మనసు చెల్లించిన చింతలపల్లి జగదీశ్వర్ రావు హస్సన్ కుటుంబానికి 10,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించి, వారి కుమారుడి చదువులకు అయ్యో ఖర్చులు బరిస్తానాన్ని,వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించారు.ఈ కార్యక్రమంలో కల్వకోల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మాదిగల విశ్వరూపం మహాసభకు సిద్ధం కావాలి

నవతెలంగాణ- కందనూలు

ఎస్సీ వర్గీకరణ కోసం ఆగస్టులో జరిగే మాదిగల విశ్వరూపం మహాసభను జయప్రదం చేయాలని ఎమ్మార్పీస్ నాగర్ కర్నూల్ జిల్లా ఇంచార్జ్ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం వద్ద ఎమ్మార్పియస్ జిల్లా కన్వీనర్ సౌట కాశీ అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మార్పియస్ జిల్లా ఇంచార్జి బకరం శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ బీజేపీ పార్టీ 2014 లో అధికారంలోకి వస్తే ఎస్సీ వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చిందన్నారు. వచ్చే వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లో బీజేపీ పార్టీ ఇచ్చిన హామీ నిలబెట్టుకొని ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని కోరారు.ఎస్సీ వర్గీకరణ పై మౌనం వహించే రాజకీయ పార్టీలకు బుద్ధి చెప్తామని అన్నారు.సమావేశంలో ఎంఎస్పి జిల్లా కన్వీనర్ గూట విజయ్ మాదిగ , ఎమ్మార్పియస్ జిల్లా కన్వీనర్ సౌట కాశీ మాదిగ, ఎమ్మార్పియస్ నాయకులు శ్రీనివాసులు మాదిగ , రాం ప్రసాద్ మాదిగ,పవన్ మాదిగ,వెంకటేష్ మాదిగ,ప్రవీణ్ మాదిగ,ఉదయ్ మాదిగ పాల్గొన్నారు.

మృతిని కుటుంబాన్ని పరామర్శ

నవతెలంగాణ వంగూరు

మండల పరిధిలోని తిరుమలగిరి సాయికుంటా తండాలో రాత్లవత్ బాన్య అనే వ్యక్తి మరణించడంతో అది తెలుసుకున్న డీసీసీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ కడారి మల్లయ్య మండలాధ్యక్షులు పండిత్ రావ్ ప్రచార కమిటీ చైర్మన్ పాండురంగారెడ్డి ,ఉద్యమ నాయకుడు రాజేందర్, జనార్దన్, వెంకటయ్య, పాండు పాల్గొన్నారు.

'సీనియర్ జర్నలిస్టులకు పింఛన్ సౌకర్యం కల్పించాలి '

నవతెలంగాణ- అచ్చంపేట



సుదీర్ఘ కాలంగా గత 15 సంవత్సరాలుగా ప్రింట్ మీడియా,ఎలక్ట్రానిక్ మీడియాలలో పనిచేస్తున్న జర్నలిస్టుల వివరాలను సమాచార, పౌర సంబంధాల శాఖ నుండి సేకరించి,గుర్తించి ప్రభుత్వం వారికి ప్రతి నెల రూ 15.రూపాయలు పింఛన్ సౌకర్యం కల్పించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి కాలూరి శ్రీను ఆదివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమాజం కోసం, పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం జర్నలిస్టులు తమ జీవితాలను త్యాగం చేశారని ఈ విషయాన్ని పరిపాలన చేస్తున్న అధికారులు గుర్తించాలన్నారు.దేశంలో ఐదు రాష్ట్రాలలో సీనియర్ జర్నలిస్టులకు ఆయా ప్రభుత్వాలు ప్రతినెలా పింఛన్ సౌకర్యం కల్పిస్తున్నారని గుర్తు చేశారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో కవులు, కళాకారులు ఏ విధంగా కృషి చేశారో... అదేవిధంగా తెలంగాణ జర్నలిస్టులు తీవ్రంగా కృషి చేశారని సాక్షాత్తు ముఖ్యమంత్రి, మంత్రులు అనేక సభలు సమావేశాలలో మాట్లాడారు. వాస్తవానికి రాష్ట్ర సాధనలో పత్రిక యాజమాన్యాలను ఆదేశాలను తిరస్కరిస్తూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జర్నలిస్టులు తీవ్రంగా కృషి చేశారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులకు పింఛన్ సౌకర్యం ప్రభుత్వం అమలు చేయకపోతే మీడియా అకాడమీ నుంచి సీనియర్ జర్నలిస్టులకు పింఛన్ సౌకర్యం కల్పించవలసిన బాధ్యత ఉందని గుర్తు చేశారు.

మీటర్లను తొలగించాలి.. పన్నులను రద్దు చేయాలి

- మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డి

నవతెలంగాణ -కందనూలు



ముఖ్యమంత్రి కేసీఆర్ ఉచిత విద్యుత్ మాట పక్కన పెట్టి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లకు కూడా మీటర్లను బిగించి వేలకు వేలు బిల్లులు వసూలు చేయడం దారుణమని చెల్లించని దళితులపై పోలీసులతో బెదిరించడం అక్రమంగా కేసులు నమోదు చేయడం సరికాదని వెంటనే వాటిని మీటర్లను తొలగించి ఆదాయపు పన్నును రద్దు చేయాలని మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డి మండిపడ్డారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని హరిజనవాడలో బాధితుల నివాస గృహాలను పరిశీలించి వారికి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి మంత్రులు ఎమ్మెల్యేలు ఉచిత విద్యుత్ అంటూ గొప్పలు చెప్పుకోవడం కాదు గుడిసెలకు వేలాది బిల్లులు వసూలు చేయడం ఇందిరమ్మ ఇళ్లకు బిల్లులు ఇవ్వమని గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించడం జరిగిందని తెలిపారు. పోలీసులతో దాడులు చేయించడం 17 మందిపై కేసులు నమోదు చేయడం సరికాదని ఇందిరమ్మ ఇళ్లకు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం బిల్లులు వసూలు చేయలేదని విషయం గుర్తించుకోవాలని హెచ్చరించారు. మున్సిపల్ అధికారులు ఇందిరమ్మ ఇళ్లకు కూడా ఆదాయపు పన్నులు వసూలు చేయడం విడ్డూరంగా ఉందని వారు సంపాదించుకొని ఇల్లు కట్టుకోలేదని ప్రభుత్వం వారికి ఉచితంగా ఇంటిని నిర్మించి ఇవ్వడం జరిగిందని వివరించారు. ఉచిత విద్యుత్ పేరుతో విద్యుత్తును కొనుగోలు చేసి వాటి భారాన్ని పేదలపై వేయడం దారుణం అని తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన 9 సంవత్సరాల కాలంలో ఒక్క యూనిట్లు కూడా అదనంగా ఉత్పత్తి చేయలేదని విద్యుత్ కేంద్రాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసినవి అని ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రారంభించిన యాదాద్రి థర్మల్ పవర్ కేంద్రం నుండి యూనిట్ విద్యుత్ కూడా ఉత్పత్తి చేయలేదని విమర్శించారు. విద్యుత్ వినియోగం బిల్లు కన్నా అదనపు చార్జీలు జరిమానాలు పేదలకు భారంగా మారాయని ప్రభుత్వంలోని పెద్దలు అవినీతికి పాల్పడిన వాటిలో కొంత మానుకుంటే అందరికీ ఉచిత విద్యుత్ ఇవ్వవచ్చునని ఆయన అన్నారు వెంటనే విద్యుత్ బిల్లులను ఆదాయపు పన్నును రద్దు చేయకపోతే దళిత పేదల కు అండగా కాంగ్రెస్ పార్టీ ఉద్యమం చేస్తుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అర్థం రవి మండల పార్టీ అధ్యక్షులు కోటయ్య తాడూరు మండల పార్టీ అధ్యక్షులు లక్ష్మయ్య మునిసిపాలిటీ అధ్యక్షులు తిమ్మాజీపేట పాండు సీనియర్ నాయకులు నారాయణ గౌడ్ కౌన్సిలర్ నిజామోద్దీన్ నాయకులు శ్రీకాంత్ రావు, సత్యం, అహ్మద్, చంటి, బాలరాజు భీముడు, ఎల్లయ్య, పరుశరాములు, సుల్తాన్ వెంకటస్వామి ,పలువురు బాధితులు పాల్గొన్నారు.

తెలంగాణలోనూ పాత పెన్షన్ అమలు చేయాలి

- సిపిఎస్ ఉపాధ్యాయ ఉద్యోగ సంఘం రాష్ట్ర సహాధ్యక్షుడు కమలేకర్ నాగేశ్వర్ రావు

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్



సెప్టెంబర్ 1, 2004 తర్వాత నియమించబడ్డ ప్రభుత్వ ఉపాధ్యాయ, ఉద్యోగులకు సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరింపచేయాలని సిపిఎస్ ఉపాధ్యాయ ఉద్యోగ సంఘం రాష్ట్ర సహాధ్యక్షుడు కమలేకర్ నాగేశ్వర్ రావు డిమాండ్ చేశారు. అచ్చంపేట పట్టణంలో ఆదివారం సిపియస్ సంఘం జిల్లా అధ్యక్షుడు శంకర్ రాథోడ్ అధ్యక్షతన నిర్వహించిన సిపిఎస్ ఉపాధ్యాయ, ఉద్యోగుల సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ పంజాబ్ ,చత్తీస్ ఘడ్ , కర్ణాటక , హిమాచల్ ప్రదేశ్ తదితర రాష్ట్రాలలో సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసినట్లుగానే తెలంగాణలో కూడా ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోవాలని సూచి ంచారు. దీనిపై ప్రభుత్వం స్పందించకపోతే సంఘాలన్నీ ఐక్యమై ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు. సోమవారం జిల్లా కేంద్రంలో జరగబోయే సిపిఎస్ సంకల్ప రథయాత్రకు భారీ సంఖ్యలో హాజరవ ుతున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు రఘునాథ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాఘవేందర్, నరసింహ,మంద రమేష్, సతీష్ , అస్రఫ్,రాజేష్,లోకేష్,అరాఫత్ జగదీష్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ రూరల్ : ఉద్యోగుల పాలిట శాపంగా మారిన కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని వ్యతిరేకిస్తూ 1980 పాతపెన్షన్ రూల్స్ ని అమలు చేయాలంటూ అలంపూర్ క్షేత్రం నుండి నేడు ప్రారంభం అయిన రథయాత్ర రేపు ఉదయం 9 గంటలకు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి చేరు కుంటున్నదని తెలిపారు. కొల్లాపూర్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ అన్ని సంఘాల మద్దతుతో జరుగుతున్న ఈ యాత్రలో విశ్రాంత ఉద్యోగులు,అమరులైన ఉద్యోగుల కుటుంబాలు,ఉద్యోగులు పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు బీరంఅమరేందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీ నరసింహ రావు,జిల్లా కోశాధికారి శ్రీనివాసులు, కొల్లాపూర్ మండల అధ్యక్షులు వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేట అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా...!

- నల్లమల్ల ప్రజల ఆదరణ మరువలేను..
- నాగర్ కర్నూల్ ఎంపీ రాములు



అచ్చంపేట : తనకు రాజకీయ భవిష్యత్తును ఇచ్చిన నల్లమల్ల ప్రాంతం అచ్చంపేట నియోజకవర్గం అభివృద్ధికి , ఆ ప్రాంత ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని నాగర్ కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు అన్నారు. ఆదివారం నవ తెలంగాణతో ఎంపీ రాములు ఫోన్లో మాట్లాడారు. ఉద్యోగరీత్యా అనేక ప్రాంతంలో పనిచేస్తున్నప్పటికీ మాజీ మంత్రివర్యులు సహకారంతో ఆరోజు అప్పుడున్న పరిస్థితుల్లో రాజకీయ రంగంలోకి ప్రవేశించడం జరిగిందన్నారు. నా మీద అభిమానంతో ఆదరించి మూడుసార్లు అసెంబ్లీకి పంపించిన అచ్చంపేట ప్రజల రుణాన్ని ఎప్పటికీ మర్చిపోలేనని అన్నారు. కచ్చితంగా భారత రాష్ట్ర సమితి అధిష్టానం తనకు టికెట్ కేటాయిస్తుందని అసెంబ్లీలో పోటీ చేయడానికి అధిష్టానం అవకాశం ఇస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని నా శ్రేయోభిలాషులు, కార్యకర్తలు, నాయకులు కోరిక మేరకు అసెంబ్లీ పోటీలో ఉండే అవకాశం ఉంటుందన్నారు.. గతంలో మూడుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన సందర్భంగా అనేక అభివృద్ధి పనులు నల్లమలలో చేశానని ప్రస్తుతం ఎంపీగా అచ్చంపేట అభివృద్ధికి కృషి చేస్తున్నానని తెలిపారు. మద్ది మడుగు నుంచి కృష్ణ నది రివర్ పైన వంతెన నిర్మాణం చేసి ఆంధ్రకు రోడ్డు సౌకర్యం కల్పించే విధంగా కృషి చేస్తున్నానని తెలిపారు. పధానమైన సోమశిల నుండి ఆంధ్ర కర్నూల్ వరకు జాతీయ రహదారి నిర్మాణం మంజూరు కోసం కేంద్ర ప్రభుత్వంతో విజ్ఞప్తి చేసి తీసుకురావడం జరిగింది అన్నారు. వర్షాకాలంలో కల్వకుర్తి రామగిరి మార్గమధ్యలో కల్వర్టులో ఎంతో ఇబ్బందిగా ఉండేది .ఆ కల్వర్టు పైన బ్రిడ్జి నిర్మాణం కోసం ప్రభుత్వంతో అనుమతులు తీసుకురావడం జరిగిందని గుర్తు చేశారు. నల్లమల్ల ప్రజలు తనపై చూపిన ఆదరణ ఎప్పటికీ మర్చిపోలేని గుర్తు చేశారు. భవిష్యత్తు కాలంలో అచ్చంపేట నియోజకవర్గం అభివృద్ధికి మరింత చేసానని తెలిపారు.

నాలుగు లేబర్ కోడ్లను పూర్తిగా రద్దు చేయాలి

- ప్రజా సంఘాల నాయకులు
- కొనసాగుతున్న జీపీ కార్మికుల సమ్మె



పెద్దకొత్తపల్లి : నాలుగు లేబర్ కోడ్లను పూర్తిగా రద్దు చేయాలని తెలంగాణ నాగర్ కర్నూల్ జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాసులు అన్నారు. గత పది రోజులుగా గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం నాటికి 11వ రోజుకు చేరుకున్నది. ఆయన సమ్మె శిబిరాన్ని సందర్శించి సంఘీభావాన్ని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్టీపర్పస్ విధానం రద్దు చేసి సమస్యలు పరిష్కరించాలని ,గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని తెలంగాణ రైతు సంఘం నాగర్ కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాసులుప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల సీఐటీయూ కన్వీనర్ ఇంద్రకంటి బాలస్వామి, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి దున్నపోతుల చంద్రయ్య, ఉపాధ్యక్షులు సిద్దయ్య, కే రాముడు,ఏ మల్లేష్, బోనాసి చిన్నమ్మ, జి గణేష్, బిచ్చన్న, బాలమ్మ దారం లక్ష్మయ్య, పాల్గొన్నారు.

బల్మూరు : గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె ఆదివారం నాటికి 11వ రోజుకు చేరుకున్నది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నిరంజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్ ఉపాధ్యక్షులు కొండయ్య , గ్రామ పంచాయతీల కార్మికులు పాల్గొన్నారు.

తెలకపల్లి : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీ మేరకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని నాగర్ కర్నూల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తుమ్మ మహేష్ అన్నారు. ఆదివారం తెలకపల్లి మండల కేంద్రంలోనీ నెహ్రూ చౌరస్తాలో తెలంగాణ గ్రామపంచాయతీ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో 11వ రోజు వంట వార్పు తో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జీపి యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణతో, సోషల్ మీడియా అధ్యక్షులు కురుమయ్య, బిజినపల్లి మండల ప్రధాన కార్యదర్శి గొర్ల స్వామి, రసీదు, ముత్యాలు, వీరస్వామి రాజు, బాలయ్య, సైదమ్మ సువర్ణ ,సాయమ్మ కృష్ణమ్మ, మల్లికార్జున్ వివిధ గ్రామాల పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

కోడేరు :గ్రామపంచాయతీలో మల్టీపర్పస్ విధానాన్ని పూర్తిగా రద్దుచేసి కనీస వేతనాలు అమలు చేయాలని మండల కేంద్రంలో 11వ రోజు గ్రామపంచాయతీ కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. జీవో నెంబర్ 60 ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్లను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో మండలాధ్యక్షుడు రాములు , ప్రధాన కార్యదర్శి ఎన్ సాయిబాబు, ఉపాధ్యక్షులు ఎం శేఖర్, సహ కార్యదర్శి ఎండి కాజా, కోశాధికారి ఏసు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

కందనూలు : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12,751 గ్రామపంచాయతీలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ వారు కార్మికులకు వెంటనే పిఆర్సి అమలు చేయాలని కనీస వేతన 26,000 అమలు చేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె పదకొండు రోజుకు చేరుకున్న సందర్భంగా సమ్మెకు సంఘీభావంగా తెలంగాణ స్కూల్ స్వీపర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు యాదగిరి గౌడ్ మద్దతు తెలిపారు.కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు ,ఉపాధ్యక్షులు రామకృష్ణ , రాము కురుమయ్య కాసిం, శాంతయ్య, కృష్ణ, వెంకటరెడ్డి ,నారాయణ నిరంజన్ ,అర్జున్ , రాము ,నాగయ్య ,తిరుపతయ్య ఎల్లయ్య, కురుమయ్య, కృష్ణయ్య వెంకటయ్య, అలివేలమ్మ, దేవేంద్రమ్మ ,వెంకటమ్మ ,రామేశ్వరమ్మ పాల్గొన్నారు.

కల్వకుర్తి : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పరుశరాములు డిమాండ్ చేశారు. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో పంచాయతీ కార్మికులు చేపట్టిన దీక్షల వద్దకు వెళ్లి కార్మికులకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

-కార్మికుల సమ్మెకు గెజిటెడ్ ఉపాధ్యాయుల సంఘం మద్దతు

గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు గెజిటెడ్ ఉపాధ్యాయుల సంఘం నాయకులు ఆదివారం సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈనెల రాష్ట్ర ఉపాధ్యక్షులు సర్దార్, యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు చిన్నయ్య, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, గిరిజన ఉద్యోగ సంఘం జిల్లా నాయకులు మహిపాల్ నాయక్, సత్యనారాయణ గౌడ్, నాగభూషణ్, తదితరులు కార్మికుల సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈరోజు సమ్మెలో గ్రామపంచాయతీ కార్మికులు మహేష్, మల్లేష్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

వెల్దండ : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కార్మికులు చేస్తున్న దీక్షలలో భాగంగా ఆదివారం వెల్దండ మండల కేంద్రంలో భిక్షాటన చేస్తూ నిరసన తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు మురళి, యదయ్య , లక్ష్మీ నారాయణ , వెంకటయ్య, కృష్ణయ్య, రాజేష్ , నరేష్, నీలమ్మ , భీమమ్మా , అరుణ తదితరులు పాల్గొన్నారు.

గుడిసెల మల్లయ్యకు సంతాపం

పెద్దకొత్తపల్లి : కొమరంభీంజిల్లా కౌటాల మండలం నందిమాబాద్ గ్రామంలో శనివారం నాగేపల్లి గ్రామపంచాయతీ కార్మికుడు గుడిసెల మల్లయ్య సమ్మెలో పాల్గొని ఇంటికి వెళ్లి తమకు ప్రభుత్వం క్రమబద్ధీకరణ చేస్తుందో లేదో అని మనస్థాపానికి గురై రాత్రి గుండెపోటుతో నిద్రలోనే మరణించాడు. పెద్దకొత్తపల్లి మండల గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మెలో ఆయనకు శాంతి చేకూరాలని, కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సిఐటియు కన్వీనర్ ఇంద్రకంటి బాలస్వామి, మండల గ్రామ పంచాయతీవర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి చంద్రయ్య ఉపాధ్యక్షులు సిద్దయ్య కార్మికులు తదితరులు ఉన్నారు.

తిరుగుబాటు ద్వారానే రాజ్యాధికారం సాధ్యం

- బహుజన ముక్తి పార్టీ పార్లమెంట్ ఇంచార్జి గడ్డం విజయ్

నవతెలంగాణ - తెలకపల్లి

తిరుగుబాటు ద్వారానే రాజ్యాధికారం సాధ్యమని బహుజన ముక్తి పార్టీ పార్లమెంట్ ఇంచార్జి గడ్డం విజయ్ అన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థాయిలో జరుగుతున్న "బహుజన తిరుగుబాటు యాత్ర"ఆదివారం 6వ రోజు తెలకపల్లి మండల కేంద్రానికి చేరుకుంది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు లక్ష రూపాయల రుణమాఫీని వెంటనే చేయాలని రైతులకు విత్తనాలు,యూరియా,డిఏపి ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బి.ఎం.పి కళాబృందం జిల్లా ఇంచార్జ్ నరిగె నరేందర్,బహుజన క్రాంతి మోర్చా జిల్లా ఇంచార్జ్ ఎత్తపు చంద్ర స్వామి, బి.ఎం.పి మండల నాయకులు అన్నసారం సాయికిరణ్, మహేష్, నాగరాజు,బివియం నాయకులు సురేష్,శివ తదితరులు పాల్గొన్నారు.

భట్టి విక్రమార్కతో కాటమోని రాజకీయ చర్చ

నవ తెలంగాణ - కొల్లాపూర్ రూరల్

సీఎల్పీ నేత భట్టి విక్రమార్కగారి లిపీపుల్స్ మార్చ్ పాదయాత్ర విజయవంతంగా ముగిసిన సందర్భంగా ఈరోజు హైదరాబాద్‌లోని వారి నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపిన కొల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ నాయకులు: కాటమోని తిరుపతమ్మ కృష్ణయ్య గౌడ్.కొల్లాపూర్ నియోజక వర్గంలో జరుగుతున్న రాజకీయ సమీకరణాలు గురించి చర్చించారు.

దశదినకర్మ లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ - ఉప్పునుంతల

ఉప్పునుంతల మండల కేంద్రంలో కృష్ణ దశదినకర్మ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వంశీకృష్ణ పాల్గొని కృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం, కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వంశీకృష్ణ మండల అధ్యక్షులు కట్ట అనంతరెడ్డి పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ..

నవ తెలంగాణ వెల్దండ

వెల్దండ ఉమ్మడి మండల పరిధిలోని జూపల్లి గ్రామానికి చెందిన బాత్క సతీష్ కుటుంబాన్నీ జియాగూడ యాదవ సంఘం అధ్యక్షులు జక్కుల చిన్న జంగయ్య యాదవ్ ఆదివారం పరామర్శించారు. సతీష్ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు .అయన వెంటే మండలి శ్రీనివాస్, యాదయ్య, కొండల్ ,తదితరులు ఉన్నారు.

గ్రామాభివృద్ధికి ఎల్లవేళలా కృషి

నవతెలంగాణ -కోడేరు

నాగులపల్లి గ్రామ పలు అభివృద్ధి పనుల కోసం ఆత్మీయ కలయిక సమావేశం సింగిల్ విండో డైరెక్టర్ మల్లేపల్లి జగన్ మోహన్ రెడ్డి సమక్షంలో నిర్వహించారు. హైదరాబాదులో నివాసం ఉన్నటువంటి నాగులపల్లి గ్రామ పెద్దలు మరియు యువకులు అందరూ ఈ యొక్క కార్యక్రమానికి విచ్చేసి వారి అభిప్రాయాలు తెలిపారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన గ్రామ పెద్దలందరూ నాగులపల్లి గ్రామం అభివృద్ధి కోసం అనేక రకాలుగా మా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ యొక్క కార్యక్రమం వల్ల గ్రామ పెద్దలందరూ యువకులందరూ కలవడం చాలా సంతోషకరమని ఒక్కొక్కరు అభిప్రాయం తెలియజేశారు. గ్రామఅభివృద్ధికి ఎల్లవేళలా సహకరిస్తానని మల్లేపల్లి జగన్మోహన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటస్వామి, మిద్దెల కృష్ణయ్య తదితరులున్నారు.

'మూడో వార్డులో సమస్యలు పరిష్కరించాలి '



నవతెలంగాణ - కందనూలు

నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని దేశిటిక్యాల గ్రామంలోని మూడో వార్డులో సమస్యలు పరిష్కరించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి జి అశోక్ అన్నారు. ఆదివారం గ్రామంలో సర్వే నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేదని కనీసం వర్షం పడితే నీళ్ల మొత్తం రోడ్లపై ఉంటూ ప్రజలు నడవడానికి కూడా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. బీసీ కాలనీలో సీసీ రోడ్లు లేవనిన్నారు. వర్షాకాలం రావడంతో వర్షపు నీళ్ల రోడ్లపై ఉండడంతో దోమలు పెరిగాయని, మున్సిపల్ అధికారులు కనీసం పారిశుద్ధ్య పనులు చేపట్టడం లేదన్నారు. వీధిలైట్లు కూడా సక్రమంగా లేవని అధికారులు పట్టించుకోవడంలేదన్నారు. రాత్రి పూట చాలా ఇబ్బందులు ప్రజలు పడుతున్నారన్నారు.కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు లింగం, శివ, కేశవులు ,ఆంజనేయులు, రాము పాల్గొన్నారు.

గ్రూప్ 2 పరీక్షలో వికలాంగులకు "సౌకర్యాలు" కల్పించాలి

నవతెలంగాణ- కందనూలు



రాబోయే ఆగస్టు నెలలో నిర్వహించే తెలంగాణ గ్రూప్ 2 పరీక్షల్లో వికలాంగులు సౌకర్య వంతంగా, ప్రశాంతంగా పరీక్షలు రాసేందుకు సౌకర్యాలు కల్పించాలని ఎన్.పిఆర్.డి. వికలా ంగుల సంఘం జిల్లా అధ్యక్షులు కోట్ల గౌతమ్ ప్రభుత్వాన్ని ఆదివారం కోరారు. గతంలో నిర్వహించిన గ్రూప్ 1 పరీక్షలో వికలాంగులకు కేటాయించిన పరీక్ష కేంద్రాల్లో వీల్ చైర్, ర్యాంపు సౌకర్యం లేకపోవడంతో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పరీక్షా కేంద్రం వద్ద లోపలికి వెళ్ళడానికి మహిళా వికలాంగులు తీవ్ర అవస్థలు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. 2016 వికలాంగుల రక్షణ చట్టం ప్రకారం అధికారులు సరైన ఏర్పాట్లు చేయకపోతే రాష్ట్ర హైకోర్టును ఆశ్రయిస్తామని తెలిపారు.

నల్లమలలో టీడీపీని విస్తరింప చేయాలి

- ఇన్చార్జి మోపతోయ్యకు సూచించిన చంద్రబాబు నాయుడు

నవతెలంగాణ- అచ్చంపేట



ఉమ్మడి పాలమూరు జిల్లాలో తెలుగుదేశం పార్టీకి నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో ఉన్నారని, నల్లమల్ల ప్రాంతంలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయాలని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు , అచ్చంపేట టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ మోపతయ్యకు సూచించారు. ఆదివారం హైదరాబాదులోని ఓ కార్యక్రమంలో మోపతయ్య చంద్రబాబు నాయుడిని కలిశారు. అచ్చంపేటలో టీడీపీ పార్టీ నుంచి అధిక సంఖ్యలో ఎమ్మెల్యేగా గెలుపొందిన సందర్భాలు ఉన్నాయని ,ఆ ప్రాంత ప్రజల ఆదరణ ,అభిమానాలు పొందాలని సూచించారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులను పల్లె పల్లెకు తీసుకెళ్లరని సూచించినట్లు తెలిపారు. రానున్న శాసనసభ ఎన్నికలలో పోటీ చేయడానికి సిద్ధంగా ఉండాలన్నారు.

అబ్దుల్ హస్సన్ కుటుంబాన్ని అండగా ఉంటా

నవ తెలంగాణ - కొల్లాపూర్ రూరల్

కాంగ్రెస్ పార్టీ కార్యకర్త అబ్దుల్ హస్సన్ కుటుంబాన్ని అండగా ఉంటామని కొల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు చింతలపల్లి జగదీశ్వర్ రావు అన్నారు. పెద్దకొత్తపల్లి మండలం కల్వకోల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త అబ్దుల్ హస్సన్ గారు ప్రమాద వశత్తు మరణించడం జరిగింది. నేడు కొల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు చింతలపల్లి జగదీశ్వర్ రావు అబ్దుల్ హస్సన్ నివాసనికి వెళ్లి అబ్దుల్ హస్సన్ కుటుంబాన్ని పరామర్శించారు. వారి మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలిపారు.అబ్దుల్ హస్సన్‌గారి కుటుంబానికి 10,000/-రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో కల్వకోల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

18 విశ్వబ్రహ్మణ/విశ్వకర్మ ఆత్మగౌరవ బహిరంగ సభ

నవ తెలంగాణ - కొల్లాపూర్

విశ్వబ్రహ్మణ/విశ్వకర్మ ఆత్మగౌరవ బహిరంగ సభకు ఎమ్మెల్యే శ్రీ బీరం హర్షవర్ధన్ రెడ్డిని ఆహ్వానించిన విశ్వబ్రహ్మణ/విశ్వకర్మ జిల్లా కమిటీ ప్రతినిధులు. మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో జరుగుతున్న విశ్వబ్రహ్మణ/విశ్వకర్మ ఆత్మగౌరవ భారీ బహిరంగసభకు కొల్లాపూర్ ఎమ్మెల్యే శ్రీ బీరం హర్షవర్ధన్ రెడ్డి ,మున్సిపల్ చైర్మన్ రఘుప్రోలు విజయలక్ష్మి చంద్రశేఖరను సాదారంగా విశ్వబ్రహ్మణ/విశ్వకర్మ జిల్లా కమిటీ ప్రతినిధులు. ఆహ్వానించారు.ఈ బహిరంగసభకు హాజరై సభను విజయవంతం చేయాలని జిల్లా కమిటీ ప్రతినిధులు పిలుపునిచ్చారు.

పాత పెన్షన్‌ను అమలు చేయాలి

- రాష్ట్ర అధ్యక్షులు స్థిత ప్రజ్ఞ



జోగులాంబ గద్వాల : తెలంగాణ వ్యాప్తంగా పనిచేస్తున్న ఉద్యోగులకు నష్టం కలిగిస్తున్న కొత్త పెన్షన్ విధానాన్ని రద్దుచేసి.. పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని టీఎస్ సీపీఎస్ఈయూ రాష్ట్ర అధ్యక్షులు స్థిత ప్రజ్ఞ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని బృందావన్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన రథ సంకల్ప యాత్రకు రాష్ట్ర అధ్యక్షులు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు.. జూలై 16న రాష్ట్రంలోని ఏకైక శక్తి పీఠం అలంపూర్ జోగులాంబ అమ్మవారి దేవాలయంలో ఉదయం 6గంటలకు చండీయాగం నిర్వహించి అలంపూర్ నుంచి భారీ వాహన ర్యాలీతో గద్వాల్ జిల్లా కేంద్రంలోని పుర వీధుల గుండా అభి నహీ తో... కభీ నహీ అనే నినాదంతో పాత పెన్షన్ సంకల్ప రథయాత్రకు జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాబోయే సాధారణ ఎన్నికలలో సీపీఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ యాత్రలో జిల్లాలోని అన్ని ఉద్యోగ, ఉపాధ్యాయసంఘాలు , టిఎన్జీఓ, పీఆర్టీయూ ,ఎస్టీయూ , బీసీటీఏ వెంకటేష్, డిగ్రీ కాలేజ్ అసోసియేషన్ ,యూటీఎఫ్, ఎస్టీయూ , పీఈటీ అసోసియేషన్, టీఎస్టీయూ గెజిటెడ్ ఉపాధ్యాయ సంఘం, ప్రధాన కార్యదర్శి కల్వల శ్రీకాంత్, రాష్ట్ర కోశాధికారి నరేష్ గౌడ్, రాష్ట్ర బాధ్యులు పవన్,గడ్డం వెంకటేష్, రోషన్, మల్లికార్జున్, టేకులపల్లి మహేష్, పోల శ్రీనివాస్, జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు నాగరాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కోశాధికారి రమేష్,జిల్లా గౌరవాధ్యక్షుడు బుచ్చన్న, జిల్లా నాయకులు ప్రతాప్ రెడ్డి ,వెంకట నర్సమ్మ, పాల్వాయి లక్ష్మి నారాయణ, సాతార్ల రఘు,ఈశ్వరయ్య,నగేష్ రామస్వామి,ఇతర జిల్లా నాయకులు సనాతన బాలస్వామి,కేఎం చంద్రకాంత్,అనిల్ పటోళ్ల, జీవన్ కుమార్,కోటకొండ పవన్,రామ చంద్రుడు ,వివిధ మండలాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

పరిశుద్ధ కార్మికులతో .. సొంత పనులు చేయిస్తున్న సర్పంచ్ భర్త



ఉండవల్లి : గ్రామ పంచాయతీకి సంబంధించిన పరిశుద్ధ కార్మికులు గ్రామం శుభ్రం చేసే పనులు నిమగ్నమై ఉండాలి. ఆదివారం ఉండవెల్లి మండల కేంద్రంలోని సర్పంచ్ భర్త వెంకటేశ్వర గౌడ్ కాంట్రాక్టు పనులు చేయిస్తాడు. తన సొంత పనుల కోసం పరిశుద్ధ కార్మికులతో పనిచేస్తాడు. ఇలాగా మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో నూతన భవన నిర్మాణం కోసం పనులు కొనసాగుతున్నాయి. అట్టి పనులు పరిశుద్ధ కార్మికులు కంకర సిమెంట్ పనులు చేస్తున్నారు. గ్రామంలో చూసే వారందరూ ఆశ్చర్యపోయారు. ఇదేమి పరిస్థితి అని పరిశుద్ధ కార్మికులను సొంత పనులకు ఉపయోగించుకుంటున్నట్లు సీఐటీయూ మండల నాయకుడు వెంకటేశ్వర్లు విమర్శించారు. సర్పంచ్ భర్త చెప్పినట్లు వినకపోతే వేధింపులకు ఇబ్బందుల పాలవుతామని దిగులుతో పారిశుధ్య కార్మికులు సర్పంచ్ భర్త వెంకటేశ్వర గౌడ్ చెప్పినట్లు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా రెండు, మూడు సార్లు సొంత పనులు చేసినట్లు వారు తెలిపారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి సర్పంచ్ భర్తపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఉద్యోగ భద్రత లేకనే సర్పంచ్ భర్త చెప్పినట్టుగా చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ప్రభుత్వం వెంటనే స్పందించి పారిశుధ్య కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించి వారు కోరారు.

ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలి

ఊట్కూర్ : ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని ఊట్కూర్ సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండల కేంద్రమైన ఊట్కూర్ గ్రామంలో ఇంటి యొక్క మురికినీరుల రోడ్లపై విధుల గుండా వెళ్లకుండా ప్రతి ఒక్కరూ కూడా ఈ జీఎస్ నిధుల ద్వారా ఇంకుడు గుంతలు కట్టుకోవాలని కోరారు. వీటిగ్గానూ గ్రామస్తులు అందరూ సహకరించాలన్నారు. ఒక ఇంకుడు గుంత విలువ రూ.6000 ఈజీఎస్ ద్వారా అందించడం జరుగుతుందని తెలిపారు. ఇంకుడు గుంత నిర్మాణం కోసం జాబ్ కార్డ్ , ఆధార్ కార్డు , బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ కాపీలు స్థానిక గ్రామపంచాయతీ కార్యదర్శి సుమ రెడ్డికి అందజేయాలని సూచించారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



ధరూర్ : గత కొన్ని రోజుల క్రితం జోగులాంబ గద్వాల జిల్లాలోని కేటి దొడ్డి మండలంలో నందిన్నె గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ శేఖర్ రెడ్డికి జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్ అసోసియేషన్ తరపున ఆయన కుటుంబానికి ఆర్థిక సహాయంగా రూ. 60000 పోస్ట్ ఆఫీస్‌లో ఫిక్స్ డిపాజిట్ చేయించారు. ఆదివారం నందిన్నె గ్రామంలో ఫోటోగ్రాఫర్ శేఖర్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఫోటో వీడియో గ్రాఫర్ అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్ ఎస్ ఎస్ శేఖర్ జిల్లా జనరల్ సెక్రెటరీ ఎం నరసింహయ్య శెట్టి, జిల్లా వైస్ ప్రెసిడెంట్ కొంకతి వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు పగిడాకుల వెంకటేష్, కుమార్ , మల్లి, ధరూర్ మండల ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్ గౌడ్, వైఎస్ ప్రెసిడెంట్ సుధాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రమేష్, గట్టు మండల ప్రెసిడెంట్ నరసింహ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ వెంకటేష్ ,జిల్లాలోని ఫొటోగ్రాఫర్లు తిరుమలేష్ , అంజి, వెంకటేష్ , శీను, సుధీర్, పోలన్న , విశ్వనాధ్ , గౌస్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబ సభ్యులకు పరామర్శ

ధరూర్ : మండలంలోని అల్వాలపాడు గ్రామానికి చెందిన తుమ్మల బాయి వెంకటన్న శనివారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న జోగులాంబ గద్వాల జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వీరి వెంబడి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్, మాజీ సర్పంచులు ప్రతాప్, టీ.ఆంజనేయులు, వంకాయల గోవింద్ రెడ్డి, ఆనంద్, మల్లేందొడ్డి మద్దిలేటి, మర్లబీడు రాము, సింగిల్ విండో వైస్ ప్రెసిడెంట్ టీ.పరమేష్, ధరూర్ రవి, చిట్టిబాబు తదితరులు ఉన్నారు.



కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

- కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జగన్

ఊరుకొండ : గ్రామీణ ప్రాంతాల్లో ప్రతినిత్యం తక్కువ వేతనాలతో వెట్టిచాకిరి చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జగన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం సీఐటీయూ, తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ ,వర్కర్స్ యూనియన్, జేఏసీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న 11వ రోజు సమ్మెలో భాగంగా జగన్ మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం నెలకు రూ.26000/- ఇవ్వాలని, ప్రమాద బీమా 10 లక్షలు, పీఎఫ్, ఈఎస్ఐ అమలు చేస్తూ.. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు జగన్, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు పరశురామ్ ఉపాధ్యక్షులు ఆంజనేయులు, సత్యనారాయణ.బాలస్వామి. బిక్ష పతి ఆంజనేయులు. సంజన్న. వెంకటయ్య. బాలయ్య. ఎల్లమ్మ. చెంద్రయ్య. ఆంజనేయులు. తిరుపతమ్మ. ఆంజనేయులు మాలమ్మ. వెంకటమ్మ. ధార చెన్నయ్య. జంగయ్య.. నరసింహ జ్యోతి సువర్ణ నారాయణ.కృష్ణయ్య. వెంకటయ్య. జంగయ్య. బాలయ్య. రాములు. కృష్ణమ్మా. %జజా% రాములు. కొమ్ము జంగయ్య. బాల్ చెన్నమా. బాలయ్య. వెంకటయ్య. మొగులయ్య.తదితరుల పాల్గొన్నారు.

చేనేత కార్మికుల సంక్షేమమే ధ్యేయం

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి
- చేనేత బీమా ధ్రువపత్రాల అందజేత

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

చేనేత కార్మికుల సంక్షేమమే ధ్యేయమని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద చేనేత కార్మికులకు చేనేత బీమా ధ్రువ పత్రాల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై చైర్మన్ చేతుల మీదుగా చేనేత కార్మికులకు చేనేత బీమా ధ్రువపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వాలు, పాలకులు చేనేత కార్మికులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. చేనేత కార్మికులు ఎన్నో కష్టాలు పడుతూ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ జీవనాన్ని కొనసాగించే వారన్నారు.తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నేతృత్వంలో చేనేత కార్మికులకు కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా చేనేత కార్మికులకు సబ్సిడీ పరికరాలు అందించినట్లు తెలిపారు. గద్వాల నియోజకవర్గంలో చేనేత కార్మికులు ఎంతోమంది చేనేత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నట్లు వివరించారు. గద్వాల పట్టుచీర ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధిగాంచిందని, అదేవిధంగా కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవ సందర్భంగా ప్రతి సంవత్సరం గద్వాల నుంచి చేనేత కార్మికులు నిష్ఠ నిబంధనలతో పవిత్రంగా స్వామివారి పంచెను చేనేత కార్మికులు తయారు చేసి శ్రీవారికి సమర్పించడం జరుగుతుందన్నారు. చేనేత కార్మికులు సహజ మరణం, ప్రమాదవశాత్తు మరిస్తే బాధిత కుటుంబాలకి గత సంవత్సరం 2022 ఆగస్టు 7వ తేదీన మంత్రి కేటీఆర్ చేనేత బీమా పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. చేనేత బీమా పథకంలో వర్తించాలంటే చేనేత కార్మికులు (నేతన్న) ప్రతి ఒక్కరూ జియో ట్యాగ్ను కలిగి ఉండాలని, 18 నుంచి 59 సంవత్సరాల్లోపు వారు అనుకోకుండా మరణిస్తే వారి కుటుంబానికి ప్రభుత్వం తరఫున చేనేత బీమా ద్వారా ఐదు లక్షలు వారం రోజులు నామినీ ఖాతాలో జమ కావడం జరుగుతుందన్నారు. చేనేత కార్మికులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. చేనేత కార్మికులు ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బీ ఎస్ కేశవ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్‌గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్ ,కౌన్సిలర్స్ శ్రీమన్నారాయణ, నాగిరెడ్డి ,కృష్ణ మహేష్, గద్వాల టౌన్ అధ్యక్షుడు గోవిందు ఉపాధ్యక్షుడు ధర్మ నాయుడు, బీఆర్ఎస్ నాయకులు రిజ్వాన్, పరుశురాముడు, శ్రీను చేనేత కార్మికుల నాయకులు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు , యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





డ్రైవింగ్ లైసెన్స్ అందజేత..

గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గద్వాల నియోజకవర్గ ప్రజల కోసం మెగా ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డ్రైవింగ్ లైసెన్స్ దరఖాస్తు పత్రాలను అభ్యర్థులకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గద్వాల నియోజకవర్గ ప్రజలకు మెగా ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళా కార్యక్రమం 18 సంవత్సరాల పైబడిన ప్రతి ఒక్కరికి డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలనే ముఖ్య ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది అని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే రోడ్డుభద్రత తెలిసి ఉండాలని, అదేవిధంగా ప్రతి ఒక్కరికి డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని, రోడ్డు ప్రమాదంలో వాహనం లేదా ఇతర వాహనం ఏదైనా ప్రమాదానికి గురైన సమయంలో ఇన్సూరెన్స్ వర్తించాలంటే డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండా లన్నారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ పొందాలని నియోజకవర్గంలో ప్రజల ందరికీ డ్రైవింగ్ లైసెన్స్ ఉండడంతో అనుకోని సంఘటనలో రోడ్డు ప్రమాదం జరిగితే వారికి ఇన్సూరెన్స్ ద్వారా వారి కుటుంబానికి నష్టపరిహారం వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. యువత అతివేగంగా డ్రైవింగ్ చేయకుండా ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటిస్తూ టూ వీలర్ పై వెళ్లేటప్పుడు హెల్మెట్ ధరిస్తూ...తప్పనిసరిగా ప్రతిఒక్కరికీ డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సువర్ణ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బీఎస్. కేశవ్ , జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ్, జెడ్పీటీసీలు రాజశేఖర్, ప్రభాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ బాబర్, కౌన్సిలర్స్ నాగిరెడ్డి, శ్రీమన్నారాయణ, కృష్ణ మహేష్, సర్పంచ్ మహబూబ్ , గద్వాల్ టౌన్ సి.ఐ, ఎస్సై, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షుడు గోవిందు, ఆలయ కమిటీ చైర్మన్ సతీష్, గద్వాల టౌన్ పార్టీ ప్రధాన కార్యదర్శి సాయి శ్యామ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు ధర్మ నాయుడు , బీఆర్ఎస్ నాయకులు, చక్రధర్ రావు,చక్రధర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,మోనేష్ మారోజు, రిజ్వాన్, కురుమన్న,గంట రమేష్ పరుశురాముడు,రాజు ధరూర్ మండల యూత్ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ,కార్యకర్తలు , యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సదువులు సాగేదెలా..?

- ఇన్‌చార్జిలతో విద్యాబోధన
- కనీస సౌకర్యాలు కరువు
- రాష్ట్రం వచ్చిన ప్రయోజనం శూన్యం

గట్టు : మండలంలోని వివిధ పాఠశాలల్లో మౌలిక వసతులు, ఉపాధ్యాయుల కొరత కారణంగా చదువులు ముందుకు సాగడంలేదు. అక్షరాస్యతలో వెనుకబడిన మండలమంటే గుర్తుకొచ్చేది మొట్ట మొదటిసారిగా గట్టు మండలం. మండలంలో ఉపాధ్యాయుల కొరత ఉండడంతో విద్యను పూర్తి స్థాయిలో అందించడంలేదని పలువురు అభిప్రాయ పడుతున్నారు. మండలంలోని ఆయా పాఠశాలల్లో కనీస వసతులు సైతం కరువైనప్పటికీ పట్టించుకునే వారు కరువయ్యారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తర్వాత కూడా గట్టు మండలం విద్య ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మారింది. ప్రభుత్వ పాఠశాలపై అధికా రులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడంలేదని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. గట్టు మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఇందువాసి, చాగదోన , మాచర్ల , గట్టు , గొర్లఖాన్దొడ్డి , ఆరగిద్ద , ఆలూరుతో పాటు ఎంపీ హెచ్చబ్బ్యు పాఠశాలలు బోయిన గూడెం , తప్పెట్ల , మరుసు పాఠశాలలు ఉన్నాయి. ఇందులో ఆలూరు పాఠశాలలో మాత్రమే ప్రధానోపాధ్యాయుడు మిగతా పాఠశాలలో కూడా జీహెచ్ఎం ప్రధాన ఉపాధ్యాయుడు లేరు. మొత్తం ఇన్చార్జి పాలనలోనే పాఠశాలలు కొనసాగుతున్నాయి. అంతేకాకుండా ఆలూరు పాఠశాలలో ఉన్న ప్రధానోపాధ్యాయుడు గట్టు మండలం మల్లకల్ మండలం ఎంఈఓ ఇన్చార్జిగా వ్యవహరిస్తున్నారు. 2002 - 2023 విద్యా సంవత్సరంలో ఏప్రిల్ నెలలో 10వ తరగతి



పబ్లిక్ పరీక్షల్లో మొత్తం 317 మంది విద్యార్థులు ఉండగా అందులో 195 మంది మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. 122 మంది విద్యార్థులు ఫెయిలయ్యారు. ఇలా ఉంటే గట్టు మండలం విద్యా పరిస్థితి ఎలా ఉందో ఇట్టే అర్థమవుతుంది. ఇప్పటికైనా అధికారులు గట్టు మండలంలోని విద్యా సంస్థలపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రత్యేక ఉపాధ్యాయులను నియమించాలని ప్రజలు కోరుతున్నారు.

కనీస సౌకర్యాలు కరువు..

పాఠశాలలో కనీస సౌకర్యాలు కరువయ్యాయి. ఉచిత విద్య అంటూనే అరోకోరా సౌకర్యాలు, పాఠ్య పుస్తకాలు కూడా అరోకోరా అందాయి. ఉపాధ్యాయులు లేక విద్యార్థులు చదువులు అగమ్యగోచరంగా మారాయి. ఉపాధ్యాయుల సర్దుబాటు కాకుండా రెగ్యులర్ ఉపాధ్యాయులను నియమించి విద్యార్థులకు బోధించాలి



\- హలీం పాషా



సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యం

\- వివిధ పార్టీల నుంచి టీఆర్ఎస్‌లో చేరిక

పెబ్బేరు : సీఎం కేసీఆర్ తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. ఆదివారం వనపర్తి క్యాంపు కార్యాలయంలో పెబ్బేరు మండలం కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ పార్టీ తంతంతంతంతంతలకు చెందిన 50 మంది కార్యకర్తలు మంత్రి నిరంజన్ రెడ్డి సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరారు. వారికి మంత్రి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక గడిపిన 9 ఏళ్లలో కేసీఆర్ నాయకత్వంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టా మన్నారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి కృషి చేశామని దాన్ని చూసి టీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. ప్రతి ఇంటికి ప్రతి వర్గానికి టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కనిపిస్తుంది అన్నారు. ప్రజలు ఆదరించడం వల్లే గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేశానని మళ్లీ మీరు ఆదరిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. ప్రతిపక్ష పార్టీల మాటలను నమ్మి మోసపోవద్దని తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక చేసిన అభివృద్ధిని ప్రజలు గుర్తించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు తేజ వర్ధన్, కర్రే స్వామి, వనం రాములు, గౌని బుచ్చారెడ్డి పెద్దింటి వెంకటేష్ తో పాటు టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

20న గద్వాల్‌లో ప్రజాగర్జన

- మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్
- ముఖ్యఅతిథిగా టీపీసీసీ రేవంత్‌రెడ్డి

అయిజ : ఈ నెల 20న నడిగడ్డ ప్రాంతమైన గద్వాల జిల్లా కేంద్రంలో నడిగడ్డ ప్రజాగర్జన సభ నిర్వహిస్తున్నట్లు మాజీ శాసనసభ్యులు డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ తెలిపారు. ఆదివారం అయిజ మున్సిపాలిటీ కేంద్రంలో చౌరస్తాలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ కార్యదర్శి , మాజీ శాసనసభ్యులు హాజరై మాట్లాడుతూ ఈ సభకు ముఖ్య అతిథులు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎనుముల రేవంత్ొండ్డి హాజరవుతారని స్పష్టం చేశారు. ఎన్నికల శంఖారావం గద్వాల నడిగడ్డ నుంచి ప్రారంభిస్తామని, ఈ సభలో వివిధ ప్రాంతాలకు జిల్లాలకు చెందిన ముఖ్య నాయకులు పార్టీలోకి చేరుతారని వెల్లడించారు. కేటీఆర్ విద్యుత్‌పై చేస్తున్న అసత్య ప్రచారా లను తిప్పుకొడుతూ 24 గంటల ఉచిత కరెంటు ఇచ్చింది కాంగ్రెస్సేనని, దేశంలో విద్యుత్ కర్మగారాలను ఏర్పాటు చేసి అనేక రాష్ట్రాల్లో 24 గంటల ఉచిత విద్యుత్‌ను ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. ప్రస్తుత అధికార టీఆర్ఎస్ పార్టీ రైతులకు ఇస్తామన్న ఉచిత కరెంటు కనీసం 6 గంటలు కూడా సరిగ్గా ఇవ్వకుండా తప్పుడు లెక్క లు చూయించి అక్రమాలకు పాల్పడుతున్నారని విరుచు కుపడ్డారు. డీసీసీ ప్రెసిడెంట్ పటేల్ ప్రభాకర్ రెడ్డి మాట్లా డుతూ విద్యార్థుల బలిదానాలతో చలించిపోయిన సోనియాగాంధీ ఇచ్చిన తెలంగాణ రాష్ట్రంలో బంగారు తెలంగా ణగా మారుస్తానన్న సీఎం కేసీఆర్.. తన బ్రతుకును మాత్రమే బంగారుగా మార్చుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ ,నియంత పాలనతో కమీషన్ల కక్కుర్తితో తన కుటుంబాన్ని మాత్రమే అభివృద్ధి చేసుకున్నాడు తప్పా తెలంగాణ ప్రజలను అభివృద్ధి చేయ లేదని ఆరోపించారు. దళితులకు మూడెకరాల భూమి, డబుల్ బెడ్రూం ,విత్తనాల సబ్సిడీ ,పంట నష్టం ,విత్తనాల సబ్సిడీ, రైతు రుణ మాఫీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. ఈ కార్యక్ర మంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు వీరబాబు, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ గిత్తల దేవరాజు, ,జిల్లా జనరల్ సెక్రెటరీలు హనుమన్న, సాంబశివుడు , ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మద్దిలేటి ,డీసీసీ స్పోక్ పర్సన్ మైనర్ బాబు ,జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు పాండురంగ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఉత్తనూరు జయన్న, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మాస్టర్ మధు ,ముఖ్యరన్న, బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు బసవరాజు ,రవీందర్, ఫిరోజ్ ,శాలి ,లక్ష్మన్న, రాజు ,మల్లికార్జున్ ,హనుమంతు,శంకర్‌గౌడ్, దొడ్డప్పసురేంద్రస్వామి,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





కాంగ్రెస్‌లో చేరిక..

అయిజ మండలంలోని వివిధ గ్రామాలైన సింద నూరు, బింగిదొడ్డి ,తూముకుంట, మేడికొండ , ఉత్తనూర్, పర్దేపురం, టీటీ దొడ్డి ,కొత్తపల్లి ,రాజాపురం ,దేవబండ ,ఏక్లాస్పురం, ,వెంకటాపురం ,కుట్కానూరు తదితర గ్రామాల నుంచి దాదాపు వెయ్యిమంది కార్యకర్తలతో ముఖ్య నాయకులైన బింగిదొడ్డి దోడ్డెప్ప, సిందనూరు సురేంద్ర స్వామి , పరిదపురం నారాయణ ఆధ్వర్యంలో ఐజ పట్టణంలో వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఏఐసీసీ కార్యదర్శి మాజీ శాసనసభ్యులు సంపత్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువా కప్పుకోవడం జరిగింది. ఈ సందర్భంగా దొడ్డప్ప ,సురేంద్ర స్వామిలు మాట్లాడుతూ.... 9 ఏండ్ల టీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు పూర్తిగా నష్టపోయారని అన్నారు. ఇచ్చిన హామీలు ఏవి నెరవేర్చకపోవడంతో తెలంగాణ రాష్ట్రం పూర్తిగా నష్టపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. డబుల్ బెడ్ రూమ్, రైతు రుణమాఫీ, దళితులకు 3 ఎకరాల భూమి ,విత్తనాల సబ్సిడీ ,పంట నష్టం, తదితర హామీలు ఏవి కూడా నెరవేర్చకపోవడంతో తెలంగాణ ప్రజలు మోసపోయారని అన్నారు. అలంపూర్‌లో టీఆర్ఎస్ పాలన వివిధ గ్రూపులుగా విడిపోయి ఆధిపత్య పోరుతో కమిషన్ల కక్కుతితో అలంపూర్ ప్రజల అభివృద్ధిని, మనోభావాలను దెబ్బతీశారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రెసిడెంట్ పటేల్ ప్రభాకర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ గితల దేవరాజు ,సీనియర్ నాయకులు వీరబాబు ,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మద్దిలేటి డిసిసి జగన్ గౌడ్,జిల్లా జనరల్ సెక్రెటరీ హనుమన్న ,సాంబశివుడు, బిసి సెల్ ఉపాధ్యక్షుడు పాండురంగ ,జిల్లా స్పోక్ పర్సన్ మైనర్ బాబు ,మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఉత్తనూర్ జయన్న పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మధు మాస్టర్, నాయకులు ముఖ్య రన్న, దేవేంద్ర, పచ్చర్ల కుమార్ రవీందర్ ,శాలి ,లక్ష్మన్న ,రాజు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.